




RNI : APBIL/2023/86665

# రాయల్ జర్నలిజం

ద్వి భాషా దినపత్రిక

ROYAL JOURNLISAM

గుంటూరు, సంపుటి : 02 సంచిక : 48 | శుక్రవారం 14 - 3 - 2025 | చీఫ్-ఎడిటర్ : చల్లా శ్రీనివాసరావు | పేజీలు : 8 వెల : రూ.2-00

GUNTUR VOL-02 ISSUE - 48 CHIEF EDITOR : CHALLA SRINIVASA RAO 14 FRIDAY MARCH 2025 PAGES : 8 Rs :2-00


## ఎస్సీ, ఎస్టీ, బీసీలు పక్కా గృహాల నిర్మాణానికి అదనపు ఆర్థిక సహాయం



2వ పేజీలో

## యూనివర్సిటీల్లో తప్పు చేయాలంటేనే భయపడేలా చర్యలు: మంత్రి లోకేశ్



అమరావతి : రాష్ట్రంలోని యూనివర్సిటీల్లో తప్పు చేయాలంటేనే భయపడేలా కూటమి ప్రభుత్వ చర్యలు ఉంటాయని మంత్రి నారా లోకేశ్ తెలిపారు. ఈరోజు అసెంబ్లీలో ప్రశ్నోత్తరాల్లో భాగంగా ఆంధ్రా విశ్వవిద్యాలయంలో అక్రమాలపై చర్చ జరిగింది. వైసీపీ హయాంలో అనేక అక్రమాలు జరిగాయని టీడీపీ ఎమ్మెల్యేలు పల్లా శ్రీనివాస్, గణబాబు, వెలగపూడి రామకృష్ణబాబు, జనసేన ఎమ్మెల్యే కొణతాల రామకృష్ణ సభ దృష్టికి తీసుకొచ్చారు. ఈ అంశంపై మంత్రి లోకేశ్ మాట్లాడుతూ... ఆంధ్రా యూనివర్సిటీలో అక్రమాలపై విజిలెన్స్ విచారణ జరిపిస్తామని అన్నారు. ఇన్‌ఛార్జ్ వీసీ ఇప్పటికే విచారణకు ఆదేశించిన విషయాన్ని ఈ సందర్భంగా గుర్తుచేశారు. ఆ విచారణ నివేదిక అందిన వెంటనే కఠిన చర్యలు తీసుకుంటామని మంత్రి స్పష్టం చేశారు. ఎమ్మెల్యే గణబాబు మాట్లాడుతూ.. గతంలో ఏయూ వీసీగా పనిచేసిన ప్రసాదరెడ్డి వైసీపీ అధ్యక్షుడి తరహాలో వ్యవహరించారని మండిపడ్డారు. ఎంతో పేరున్న ఆంధ్రా విశ్వవిద్యాలయాన్ని రాజకీయ వేదికగా ఆయన మార్చేశారని ఆరోపించారు. ఏపీలోని ఇతర వర్సిటీల ప్రక్షాళన కూడా జరగాలని ఎమ్మెల్యే కొణతాల రామకృష్ణ కోరారు. ఏయూ విషయంలో నిర్దిష్ట కాలంలో విచారణ జరగాల్సిన అవసరం ఉందని ఎమ్మెల్యే వెలగపూడి రామకృష్ణబాబు పేర్కొన్నారు.

## జగన్‌ను భూబకాసురుడు అనడం కరెక్ట్ కాదు: బొత్స సత్యనారాయణ



అమరావతి : ప్రశ్నోత్తరాల సమయంలో ప్రభుత్వం నుంచి సరైన సమాధానాలు రావడం లేదని శాసనమండలిలో విపక్ష నేత బొత్స సత్యనారాయణ అన్నారు. 2014 నుంచి జరిగిన స్కామ్ లపై మాట్లాడాలని తాము అడిగామని... అమరావతి భూములు, స్కిల్ డెవలప్ మెంట్ స్కామ్, అగ్రిగోల్డ్ దందాలు అన్నింటిపై విచారణ జరపాలని చెప్పారు. మాజీ ముఖ్యమంత్రి జగన్ ను భూబకాసురుడు అని అనడం సరికాదని చెప్పారు. నిరాధార ఆధారాలు చేయడం సరికాదని అన్నారు. కూటమి ప్రభుత్వానికి దశ, దిశ లేదని బొత్స విమర్శించారు. తమపై వచ్చిన ఆరోపణలను తాము ఖండించలేదని... మీ దగ్గర ఆధారాలు ఉంటే చూపించాలని కోరుతున్నామని చెప్పారు. సభలో లేని వ్యక్తి గురించి మాట్లాడటం కరెక్ట్ కాదని అన్నారు. అమరావతిలో జరిగింది భూకుంభకోణమని ఆరోపించారు. ఏ అంశంపై చర్చ జరిగినా సమాధానం చెప్పేందుకు తాము సిద్ధంగా ఉన్నామని చెప్పారు. అర్థంపర్థం లేని ఆరోపణలు చేస్తే తాము సమాధానాలు చెప్పలేమని అన్నారు.

## నాగం గారూ.... ఎలా ఉన్నారు ? మాజీ సహచరుడుతో సీఎం చంద్రబాబు



అమరావతి: తెలుగుదేశం పార్టీలో సుదీర్ఘ కాలం పనిచేసిన సీనియర్ నేత, మాజీ మంత్రి నాగం జనార్ధన్ రెడ్డి ఏపీ సీఎం చంద్రబాబు నాయుడును అసెంబ్లీలో కలిశారు. చాలాకాలం తరువాత తనను కలిసిన నాగంను సీఎం చంద్రబాబు ఆప్యాయంగా పలకరించారు. నాగం గారూ...ఎలా ఉన్నారు....ఆరోగ్యం ఎలా ఉంది...చాలా రోజులు అయ్యింది కలిసి అంటూ పలకరించారు. పిల్లలు ఏం చేస్తున్నారు అని ఆరా తీశారు. నాగం కుటుంబ యోగక్షేమాలు తెలుసుకున్న చంద్రబాబు...ఆరోగ్యం కాపాడుకోవాలని ఆయనకు సూచించారు.ఓబులాపురం మైనింగ్ అంశంలో ఉమ్మడి రాష్ట్రంలో తెలుగుదేశం నేతలు చేసిన ఉద్యమాలపై నాడు కేసులు నమోదు అయ్యాయి. ఆ కేసుల విచారణలో భాగంగా విజయవాడ ప్రజాప్రతినిధుల కోర్టుకు నాగం జనార్ధన్ రెడ్డి గురువారం హాజరయ్యారు. ఈ సందర్భంగా జనార్ధన్ రెడ్డి అసెంబ్లీలోని సీఎం ఛాంబర్‌లో చంద్రబాబును మర్యాదపూర్వకంగా కలిశారు. ఆనాటి కేసులను ఎట్టకేలకు కొట్టివేయడంపై చంద్రబాబు హర్షం వ్యక్తంచేశారు.భేటీ సందర్భంగా ఇరువురు నేతలు పలు పాత ఘటనలను గుర్తుచేసుకున్నారు. ఉమ్మడి రాష్ట్రంలో నాడు చేసిన ప్రజా పోరాటాలను గురించి చర్చించుకున్నారు. నాగం ఫైర్ బ్రాండ్‌గా ఉండేవారని....పార్టీ ఆదేశిస్తే దూసుకుపోయే వాళ్లని ఈ సందర్భంగా సీఎం అన్నారు. ఎంతో ఎమోషన్‌గా ఉండేవారంటూ నాటి ఘటనలను ప్రస్తావించారు. నాలుగవసారి ముఖ్యమంత్రిగా చంద్రబాబును చూడడం తనకు ఎంతో సంతోషాన్ని ఇచ్చిందని నాగం ఈ వ్యాఖ్యానించారు.రెండు తెలుగు రాష్ట్రాలు బాగుండాలి...తెలుగు ప్రజలు అన్ని రంగాల్లో విజయాలు సాధించాలనేదే తన అభిమతమని సీఎం చంద్రబాబు ఈ సందర్భంగా అభిప్రాయపడ్డారు. రాష్ట్ర విభజనకు ముందు నాగం జనార్ధన్ రెడ్డి టీడీపీలో పని చేశారు. తెలంగాణ ఉద్యోమం సమయంలో ఆయన టీడీపీకి రాజీనామా చేసి బీజేపీలో చేరారు. ఆ తర్వాత బీఆర్ఎస్‌లో చేరిన ఆయన ఎక్కువ కాలం ఆ పార్టీలో ఉండలేకపోయారు. ప్రస్తుతం ఆయన కాంగ్రెస్ పార్టీలో కొనసాగుతున్నారు.

## ఏపీలో తీసేసిన పెన్షన్లు ఇవే..! మండలిలో తేల్చేసిన మంత్రి కొండపల్లి శ్రీనివాస్..!



అమరావతి: ఏపీలో గత వైసీపీ ప్రభుత్వ హయాంలో భారీ సంఖ్యలో ఇచ్చిన పెన్షన్లను కూటమి ప్రభుత్వం అధికారం లోకి వచ్చాక క్రమంగా తొలగిస్తున్నారన్న ఆరోపణలు వస్తున్నాయి. ఇవాళ ఇదే అంశంపై శాసనమండలిలో వైసీపీ ఎమ్మెల్సీలు ప్రభుత్వాన్ని నిలదీశారు. ఈ సందర్భంగా ప్రభుత్వం తరపున మంత్రి కొండపల్లి శ్రీనివాస్ సమాధానం ఇచ్చారు. ఇందులో గత 9 నెలల కాలంలో తమ ప్రభుత్వం ఎన్ని పెన్షన్లను తొలగించిందో ఆయన వెల్లడించారు.కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక 2 లక్షల పెన్షన్లు తీసేశారంటూ వైసీపీ ఎమ్మెల్సీ తోట త్రిమూర్తులు ఆరోపించారు. ఏవేవో కారణాలు చెప్పి పెన్షన్లు తీసేస్తున్నారని, పేదలకు ఇచ్చే పెన్షన్లను కూడా భూతద్దంలో చూడాల్సిన అవసరం లేదని ప్రభుత్వానికి తెలిపారు. ఈ ప్రభుత్వం వచ్చాక కొత్త పెన్షన్లు ఇవ్వలేదని, గత వైసీపీ ప్రభుత్వంలో తాము 13 లక్షల కొత్త పెన్షన్లు ఇచ్చామని మరో ఎమ్మెల్సీ రమేశ్ యాదవ్ గుర్తుచేశారు. అసలు పెన్షన్ల తొలగింపులో పాటిస్తున్న విధానమేంటో చెప్పాలని మరో వైసీపీ ఎమ్మెల్సీ మొండితోక అరుణ్ కుమార్ ప్రశ్నించారు.వీటిపై మంత్రి కొండపల్లి శ్రీనివాస్ స్పందించి సమాధానం ఇచ్చారు. రాష్ట్రంలో పెన్షన్లు ప్రవేశపెట్టింది ఎన్టీఆర్ అయితే వాటిని పెంచుకుంటూ వెళ్లింది టీడీపీ ప్రభుత్వాలే అని గుర్తుచేశారు. గత వైసీపీ ప్రభుత్వంలో 24 లక్షల పెన్షన్లు తగ్గించారని, కానీ తాము కేవలం 14 వేల పెన్షన్లు మాత్రమే తొలగించామన్నారు. కూటమి ప్రభుత్వం వచ్చాక లక్షా 80 వేల మంది పెన్షనర్లు చనిపోయారన్నారు.ప్రస్తుతం రాష్ట్రంలో 13 శాతం జనాభాకు పెన్షన్లు అందిస్తున్నట్లు మంత్రి శ్రీనివాస్ చెప్పుకొచ్చారు. మంత్రి చెప్పిన వివరాల ప్రకారం చూస్తే ఇప్పటివరకూ 14 వేల పెన్షన్లు మాత్రమే తొలగించినట్లు తేలింది. అయితే వైసీపీ సభ్యులు దీన్ని అంగీకరించలేదు.

## ఇక నాగబాబు పేరు చివర..



అమరావతి: తెలుగుదేశం పార్టీ సారథ్యంలో రాష్ట్రంలో అధికారంలో ఉన్న సంకీర్ణ కూటమి ప్రభుత్వంలో ప్రధాన భాగస్వామి జనసేన పార్టీ సీనియర్ నాయకుడు నాగబాబుకు మంత్రివర్గం లో చోటు దక్కడం దాదాపుగా ఖాయమైనట్టే. ఇప్పటికే ఆయన తమ్ముడు, పార్టీ అధినేత పవన్ కల్యాణ్ ఉప ముఖ్యమంత్రిగా కొనసాగుతున్నారు .శాసన సభ్యుల కోటాలో నిర్వహించే ఎమ్మెల్సీ ఎన్నికలు ఏకగ్రీవం అయ్యాయి. నాగబాబు సహా టీడీపీ- జనసేన- భారతీయ జనతా పార్టీ అభ్యర్థులుగా పోటీ చేసిన అయిదు మంది కూడా ఏకగ్రీవంగా శాసన మండలికి ఎన్నికయ్యారు. ఈ మేరకు రిటర్నింగ్ అధికారి ఆర్ వనిత రాణి ఓ ప్రకటన విడుదల చేశారు.ఏకగ్రీవంగా ఎన్నికైన వారిలో కొణిదెల నాగేంద్ర బాబు (నాగబాబు- జనసేన), బీద రవిచంద్ర (టీడీపీ), బీ తిరుమల నాయుడు, కావలి గ్రీష్మ ప్రసాద్ (టీడీపీ), సోము వీర్రాజు (బీజేపీ) ఉన్నారు. గడువు ముగిసే సమయా నికి ఈ అయిదుమంది మినహా మరెవరూ నామి నేషన్లను దాఖలు చేయలేదు. ఫలితంగా పోటీ లేకుం డా వారంతా మం డలికి ఎన్నికయ్యారు .షెడ్యూల్ ప్రకారం చూ సుకుంటే- నామి నేషన్లు దాఖలు చేయ డానికి తుది గడువు ఈ నెల 10. 11వ తేదీన నా మినే షన్లను పరిశీలి ంచారు. నామిన ేషన్లను ఉప సంహరిం చుకోవడా నికి 13వ తేదీ వరకు గడువు ఉంటుంది. ఈ నెల 20వ తేదీన పోలింగ్ నిర్వహించాల్సి ఉంది. అదే రోజు సాయంత్రం ఓట్లను లెక్కిస్తారు. ఈ అయిదింటికీ మించి మరే నామినేషన్ కూడా దాఖలు కాకపోవడం ఏకగ్రీవ ఎన్నికకు దారి తీసింది.జంగా కృష్ణమూర్తి, దువ్వారపు రామారావు, బీటీ నాయుడు, అశోక్ బాబు, యనమల రామకృష్ణుడు పదవి కాలం ఈ నెల 29వ తేదీతో ముగియాల్సి రావడం వల్ల ఎమ్మెల్యే కోటాలో ఎమ్మెల్సీల ...ఎన్నిక అవసరమైన విషయం తెలిసిందే. శాసన సభలో ఇప్పుడున్న బలాన్ని బట్టి చూస్తే ఈ అయిదు కూడా టీడీపీ- జనసేన- బీజేపీ కూటమి ఖాతాలోకే వెళ్తాయంటూ ముందు నుంచీ అంచనాలు ఉన్నాయి.కాగా- ఈ మధ్యాహ్నం నాగబాబు.. జనసేన నాయకుడు, మాజీ మంత్రి బాలినేని శ్రీనివాసరెడ్డితో సమావేశం అయ్యారు. మర్యాదపూరకంగా ఈ భేటీ సాగింది. శాసన మండలికి ఏకగ్రీవంగా ఎన్నికైన నేపథ్యంలో బాలినేని.. నాగబాబుకు అభినందనలు తెలియజేశారు.

## నన్ను ప్రపంచబ్యాంకు జీతగాడు అన్నారు

**విద్యుత్ రంగంలో సంస్కరణలు తీసుకొచ్చిన తొలి ప్రభుత్వం టీడీపీ ప్రభుత్వమేనన్న చంద్రబాబు**

**దేశంలో కరెంట్ కొరత లేని ఏకైక రాష్ట్రంగా ఏపీని తయారు చేశామని వెల్లడి**

**1988లోనే విద్యుత్ సంస్కరణలు తీసుకొచ్చామన్న సీఎం**



అమరావతి : విద్యుత్ రంగంలో సంస్కరణలు తీసుకొచ్చిన తొలి ప్రభుత్వం టీడీపీ ప్రభుత్వమేనని ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు అన్నారు. 1988లో విద్యుత్ సంస్కరణలు తీసుకొచ్చామని... విద్యుత్ రంగాన్ని జనరేషన్, డిస్ట్రిబ్యూషన్, ట్రాన్స్ మిషన్ గా విభజించామని చెప్పారు. ఎనర్జీ ఆడిటింగ్ ను తీసుకొచ్చామని... దేశంలో కరెంట్ కొరత లేని ఏకైక రాష్ట్రంగా ఏపీని తయారు చేశామని తెలిపారు. అసెంబ్లీలో ఇంధన శాఖపై జరిగిన చర్చలో మాట్లాడుతూ ఆయన ఈ మేరకు వివరాలను వెల్లడించారు. వ్యవసాయానికి వినియోగించే విద్యుత్ కు ఛార్జీలను యూనిట్ చొప్పున వసూలు చేసే పరిస్థితి ఉండేదని... ఆ పరిస్థితి నుంచి శ్లాబ్ రేటుతో రైతులను ఆదుకున్నది టీడీపీ ప్రభుత్వమేనని చెప్పారు. 2014లో రాష్ట్రంలో 22.5 మిలియన్ యూనిట్ల కొరత ఉండేదని... 2014 డిసెంబర్ కు ఎక్కడా కరెంట్ కొరత లేకుండా చేశామని, 2018 నాటికి మిగులు విద్యుత్ ఉన్న రాష్ట్రంగా తీర్చిదిద్దామని తెలిపారు. వ్యవసాయానికి 9 గంటల విద్యుత్ ఇస్తున్నామని గర్వంగా చెపుతున్నానని అన్నారు. మీటర్ రీడింగ్ కోసం స్పాట్ బిల్లింగ్ తీసుకొచ్చామని తెలిపారు. తనను ప్రపంచబ్యాంకు జీతగాడు అని విమర్శలు చేశారని చెప్పారు.

## విజయసాయిరెడ్డికి గుడివాడ అమర్ నాథ్ కౌంటర్



విశాఖపట్నం: వైసీపీ అధినేత జగన్ చుట్టూ కోటరీ ఉందని... ఆ కోటరీ వల్లే తాను జగన్ కు దూరమయ్యానని మాజీ రాజ్యసభ సభ్యుడు విజయసాయిరెడ్డి నిన్న వ్యాఖ్యానించిన సంగతి తెలిసిందే. కోటరీని దూరం పెట్టకపోతే జగన్ కు భవిష్యత్తు ఉండదని అన్నారు. ఈ వ్యాఖ్యలపై వైసీపీ నేత, మాజీ మంత్రి గుడివాడ అమర్ నాథ్ స్పందిస్తూ విజయసాయిపై సెటైర్లు వేశారు. వైసీపీలో ఉన్నప్పుడు ఢిల్లీలో ఆయన మాట్లాడిన మాటలకు... ఇప్పుడు విజయవాడలో మాట్లాడిన మాటలకు ఎక్కడా పొంతన లేదని విమర్శించారు. జగన్ చుట్టూ ఉన్న కోటరీ ప్రజలేనని చెప్పారు. అయినా ఏ పార్టీలో కోటరీ ఉండదో చెప్పండని ఆయన ప్రశ్నించారు. చంద్రబాబు చుట్టూ కోటరీ లేదా? అని అడిగారు. మొన్నటి వరకు కోటరీలో ఉన్న మనమే... ఇప్పుడు కోటరీ గురించి మాట్లాడితే ఎలాగని అన్నారు. ఒకరి మీద ప్రేమ పుట్టినప్పుడు.. మరొకరిపై ప్రేమ విరిగిపోతుందని చెప్పారు. ఇప్పుడు విజయసాయికి ఎవరి మీద ప్రేమ పుట్టిందో తెలియదని వ్యాఖ్యానించారు. పార్టీ మారిన వ్యక్తి నుంచి ఇంతకంటే ఏం ఆశిస్తామని అన్నారు. రాష్ట్రంలో ప్రస్తుతం మూడు వర్గాలు ఉన్నాయని... ఒకటి కూటమి వర్గం, రెండోది వైసీపీ వర్గం, మూడోది ఏ పార్టీ అధికారంలో ఉంటే ఆ పార్టీ వైపు చూసే వర్గం అని చెప్పారు. వైసీపీ అధికా రంలో ఉన్నప్పుడు కీలక పదవులను అనుభవించిన వాళ్లు ఇప్పుడు పార్టీలు మారుతున్నారని విమర్శించారు. జగన్ అధికారం లోకి వచ్చి ఉంటే పార్టీ నుంచి వాళ్లు వెళ్లిపో యే వారా? అని ప్రశ్నించారు. విజయసాయి వ్యాఖ్యల ను ప్రజలు హర్షిస్తారా? అని అడిగారు. ఆయన వ్యాఖ్యలను చూస్తుంటే మళ్లీ రాజకీయాల వైపు చూస్తున్నట్టు అనిపిస్తోందని చెప్పారు.

# ఎస్సీ, ఎస్టీ, బీసిలు పక్కా గృహాల నిర్మాణానికి అదనపు ఆర్థిక సహాయం



రాయల్ జర్నలిజం(బాపట్ల) మార్చి 13: పక్కా గృహాల నిర్మాణాలలో ప్రభుత్వం లక్ష్యాలను చేరుకోడానికి అధికారులు కృషి చేయాలని జిల్లా కలెక్టర్ జె.వెంకట మురళి తెలిపారు. గృహ నిర్మాణాలపై సంబంధిత శాఖ అధికారులతో గురువారం ఆయన స్థానిక కలెక్టరేట్ లో సమీక్ష నిర్వహించారు. పక్కా గృహాల నిర్మాణ లక్ష్యాలలో పెండింగ్ పనులు పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ చెప్పారు. 2019 నుండి 2024 మధ్యకాలంలో ఎస్సీ, ఎస్టీ, బీసీ వర్గాలకు గృహాలు మంజూరై వివిధ దశలో అసంపూర్తిగా నిర్మాణంలో ఉన్నటువంటి వారికి ప్రభుత్వం అదనపు ఆర్థిక సహాయం అందజేస్తుందని జిల్లా కలెక్టర్ తెలిపారు. గృహాల నిర్మాణానికి ప్రభుత్వం అందిస్తున్న 1.80 లక్షలు సరిపోక, వారి వద్ద వెసులుబాటు లేక ఆగిపోయిన గృహాలు జిల్లాలో సుమారు 16 వేల 85 ఉన్నాయని ఆయన తెలిపారు. ప్రభుత్వం మంచి ఉద్దేశంతో బీసీ, ఎస్సీ వర్గాలకు 50 వేలు చొప్పున, ఎస్టి వర్గాలకు 75 వేలు చొప్పున అదనపు ఆర్థిక సహాయం అందజేస్తుందని ఆయన తెలిపారు. ఎస్సీ,బీసీ వర్గాలకు మొత్తంగా 2.30 లక్షలు, ఎస్టి వర్గాలకు 2.55 లక్షలు మంజూరు చేయబడుతుందని ఆయన తెలిపారు. ఎవరికైతే ఇళ్ళు మంజూరు చేయబడ్డాయో ప్రతి మహిళకు సెర్ప్ నుండి లక్ష రూపాయలు రుణం ఇవ్వబడుతుందని అన్నారు. మొత్తంగా ఎస్సీ, బీసీ వర్గాలకు 3.30 లక్షలు, ఎస్టి వర్గాలకు 3.55 లక్షలు మంజూరు చేయబడుతుందని అన్నారు. ప్రతి ఒక్కరికి అవగాహన కల్పించే విధంగా మీడియా ద్వారా తెలియజేయడమైనదని అన్నారు. ప్రజా ప్రతినిధులతో సమావేశాలు ఏర్పాటు చేసుకొని వారి సహాయంతో వారి వద్దకు వచ్చే ప్రజలకు అవగాహన కల్పించే అవకాశం ఉంటుందన్నారు. ఎం. ఎస్. ఓలు, సి ఎస్ ఓ లు, ఎంపీడీవోలు, మున్సిపల్ కమిషనర్లు సచివాలయ సిబ్బందితో సమావేశాలు ఏర్పాటు చేయాలన్నారు. మండల స్థాయిలో రాజకీయ నాయకులను సంప్రదించి సమావేశాలు ఏర్పాటు చేసుకోవాలన్నారు. సచివాలయ సిబ్బంది జి ఎస్ డబ్ల్యూ ఎస్ వారీగా 16 వేల 85 మంది లబ్ధిదారుల గృహాలకు వెళ్లి వారితో సంప్రదించి వారి యొక్క గృహాలు ఏ స్థాయిలో ఉన్నాయో తెలుసుకోవాలన్నారు. ప్రభుత్వం అందిస్తున్న అదనపు ఆర్థిక సహాయం గురించి వారికి తెలిపి వారిలో చైతన్యం తీసుకు వచ్చి, గృహాల నిర్మాణం పూర్తయ్యే విధంగా చూడాలన్నారు. పీఎం ఏవై 1.0 పథకం కింద గృహాల నిర్మాణానికి ఎంపికై అసంపూర్ణ నిర్మాణంలో ఉన్నటువంటి ఎస్సీ,ఎస్టీ, బిసి వర్గాల లబ్ధిదారుల వివరాలను జి ఎస్ డబ్ల్యూ ఎస్ వారి డేటా ఆధారంగా ఇంజనీరింగ్ అసిస్టెంట్ల పోర్టల్ లో పెట్టడం జరిగిందన్నారు. జి ఎస్ డబ్ల్యూ ఎస్ డేటాలో లేని కొన్ని పేర్లను ప్రత్యేకంగా లబ్ధిదారులను కలిసి వారి కుల ధ్రువీకరణ ఆధారంగా అప్లోడ్ చేయాలన్నారు. అప్లోడ్ చేసినట్లయితే జి ఎస్ డబ్ల్యూ డేటాలో వారి వివరాలను సర్దుబాటు చేయడం జరుగుతుందన్నారు. ఇందుకు గాను ప్రభుత్వం ఒక యాప్ ను ఏర్పాటు చేయడమైనదని ఆయన అన్నారు. ప్రతి సచివాలయ సిబ్బంది ఆయా లబ్ధిదారుని ఇంటి వద్దకు వెళ్లి వారిని ఫోటో తీయాలన్నారు. ఆ లబ్ధిదారులతో రెండు ప్రశ్నలకు సమాధానాలు అడగాలని అన్నారు. ప్రభుత్వం అందించే అదనపు ఆర్థిక సహాయం తో గృహాలు కట్టుకుంటారా లేదా అని అడగాలన్నారు. అందుకు లబ్ధిదారులు అవును అంటే వారికి అదనపు నిధులు మంజూరు అవుతాయని అన్నారు. లేదు అంటే వారికి అదరపు నిధులు మంజూరు కాబడవని తెలిపారు. ఇందులో సవరణ ఎంపిక కూడా ఉందని తెలిపారు. ఈ సర్వే ఈనెల 15వ తేదీ నుండి చేపట్టడం జరుగుతుందన్నారు. ప్రతి ఇంజనీరింగ్ అసిస్టెంట్ గాని సచివాలయ సిబ్బంది గాని యాప్ ద్వారా ఫోటోలు తీయాలన్నారు. గృహాల నిర్మాణంలో పునాది, లెంటల్, రూఫ్, స్లాబ్ లెవెల్, ప్రతి లెవెల్ లో ఒక్కొక్క అధికారికి బాధ్యతలు అప్పగించబడ్డాయని ఆయన అన్నారు. మొత్తంగా, పిడి హౌసింగ్ ను పర్యవేక్షణ అధికారిగా నియమించారని ఆయన అన్నారు. లబ్ధిదారులు అదనపు నిధుల మంజూరులో ఎంపిక అయినట్లయితే ఆ లబ్ధిదారుని ఇంటి పురోగతి ఆయా అధికారుల పై ఉంటుందన్నారు. క్షేత్రస్థాయిలో పర్యవేక్షించి ఆ లక్ష్యాలను పూర్తి చేయాలన్నారు. 10 డిసెంబర్ 24న పూర్తయిన గృహాలకు నగదు చెల్లింపు చేయడమైనదని అన్నారు. పూర్తయిన గృహాలను క్షేత్రస్థాయిలో పర్యవేక్షించాలన్నారు. ఆ గృహాలకు లోపల బయట ప్లాస్టింగ్, ఫ్లోరింగ్, కిటికీలు, తలుపులు ఉన్నట్లయితే వారిని కూడా ఫోటోలు తీసి యాప్ లో అప్లోడ్ చేయాలన్నారు. వారికి కూడా ప్రభుత్వ అదనపు ఆర్థిక సహాయం మంజూరు చేయబడ ుతుందని ఆయన అన్నారు. ప్రభుత్వం మే 2025 నాటికి 8 వేల 299 ఇళ్లను పూర్తి చేయుటకు జిల్లాకు లక్ష్యంగా ఇచ్చారని జిల్లా కలెక్టర్ తెలిపారు. ఈ లక్ష్యాలను గడువు నాటికి పూర్తి చేయుటకు ఎం.ఎస్.ఓ లు, ఎంపీడీవోలు, ఏఈలు, డి ఇ లు, ప్రత్యక్షత శ్రద్ధ వహించి కెపిఐ లో వృద్ధి సాధించాలని ఆయన అన్నారు. పీఎం ఏ వై 2.0 కింద బాపట్ల జిల్లా యు డి ఎ లో ఉన్నందున కొత్తగా నిర్మించుకునే ఇండ్లకు 2.50 లక్షలు మంజూరు చేయబడుతుందని ఆయన తెలిపారు. ప్రతి ఒక్కరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకునే విధంగా ప్రజలకు అవగాహన కల్పించాలని ఆయన అన్నారు. ప్రభుత్వం కల్పించిన ఈ అవకాశాన్ని ప్రజలకు టామ్ టామ్ ల ద్వారా, సమావేశాల ద్వారా ప్రచారం చేసి వారు ఇండ్ల కొరకు దరఖాస్తు చేసుకునే విధంగా కృషి చేయాలని ఎంపీడీవోలకు ఆయన సూచించారు.జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం కింద గృహ నిర్మాణాలలో పని దినాలు కల్పించాలన్నారు. నిర్దేశించిన మాదిరిగా 90 పని దినాలు చూపి లబ్ధిదారులకు కూలి సొమ్ము చెల్లించాలన్నారు. గృహ నిర్మాణాల పర్యవేక్షణ పై నోడల్ అధికారిగా జిల్లా సంయుక్త కలెక్టర్ ను నియమించడమైనదని జిల్లా కలెక్టర్ తెలిపారు. ఎమ్. ఎస్ ఓ లు, ఎంపీడీవోలు, పిడి హౌసింగ్ అందరూ క్షేత్రస్థాయిలో వెళ్లి పర్యవేక్షించాలన్నారు. వారంలో ఒకరోజు సంయుక్త కలెక్టర్ సమీక్ష నిర్వహిస్తారని అయన అన్నారు. సంయుక్త కలెక్టర్ పర్యవేక్షణలో ఎవరైనా లక్ష్యాలను పూర్తి చేయుటలో అలసత్వం వహించిన ఎడల వారిపై క్రమశిక్షణ చర్యలు తీసుకోబడతాయని అధికారులను ఆయన హెచ్చరించారు.ఈ సమావేశంలో జిల్లా జాయింట్ కలెక్టర్ ప్రఖర్ జైన్, జిల్లా గృహ నిర్మాణ శాఖ అధికారి వెంకటేశ్వర్లు, ఈఇలు, డిఈలు, ఏఈ లు తదితరులు పాల్గొన్నారు.



# స్కౌట్స్, గైడ్ యూనిట్లను ప్రారంభించిన ఎం ఏడుకొండలు



రాయల్ జర్నలిజం (కాకుమాను)

కాకుమాను శ్రీ నన్నపనేని వారి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నందు గురువారం భారత్ స్కౌట్స్ మరియు గైడ్ యూనిట్లు స్కౌట్స్ జిల్లా సమన్వయకర్త ఎం ఏడుకొండలు ప్రారంభించారు. బాలురచే స్కౌట్స్ ప్రతిజ్ఞ చేయించి గైడ్ కెప్టెన్ ఉమా దేవి బాలికలచే గైడ్స్ ప్రతిజ్ఞ చేయించినారు. స్కౌట్స్ అండ్ గైడ్స్ కంపెనీని లాంచనంగా ప్రారంభించారు.ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో కాకుమాను మండల విద్యాశాఖ అధికారి కెఎఫ్ కెనడి ముఖ్య అతిథిగా పాల్గొని స్కౌట్స్ మరియు గైడ్స్ శిక్షణ వలన విద్యార్థులలో క్రమశిక్షణ దేశభక్తి సేవాభావం పెంపొందుతాయని తెలియజేశారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు బి సత్యం మాట్లాడుతూ స్కౌట్స్ మరియు గైడ్స్ శిక్షణలో రాణించిన విద్యార్థులకు రాష్ట్ర జాతీయస్థాయి కార్యక్రమాల్లో పాల్గొనే అవకాశాలు ఉన్నత విద్యలో అవకాశాలు లభిస్తాయని తెలియజేశారు. స్కౌట్స్ జిల్లా శిక్షణ కమిషనర్ నరేష్ విద్యార్థుల కు గౌడ్స్ యొక్క నియమ నిబంధనలు మరియు వివిధ సామాజిక కార్యక్రమాల్లో స్కౌట్స్ అండ్ గైడ్స్ సేవలు అందించే విధానాన్ని తెలియజేశారు పాఠశాల స్కౌట్ ఉపాధ్యాయుడు కె ఏడుకొండలు గైడ్స్ ఉపాధ్యాయిని శ్రీమతి బి శ్యామలాదేవి ఇతర ఉపాధ్యాయులు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# ఎస్ఎల్బీసీ సొరంగ మార్గంలో కొనసాగుతున్న సహాయక చర్యలు

అమరావతి: ఎస్ఎల్బీసీ సొరంగ మార్గంలో సహాయక చర్యలు కొనసాగుతున్నాయి. ప్రమాదం జరిగి ఇరవై రోజులు దాటింది. ఫిబ్రవరి 22వ తేదీన జరిగిన ప్రమాదంలో ఎనిమిది మంది చిక్కుకుపోగా, నాల ుగు రోజుల క్రితం ఒకరి మృత దేహాన్ని వెలికితీశారు. మిగిలిన ఏడుగురిని గుర్తించేందుకు సహాయక చర్యలు కొనసాగు తున్నాయి.వారి జాడను గుర్తిం చేందుకు సింగరేణి రెస్క్యూ బృందాలు, ర్యాట్ మైనర్స్, ఎన్డీఆర్ఎఫ్, ఎస్డీఆర్ఎఫ్, హైడ్రా, దక్షిణ మధ్య రైల్వే, అన్వి రోబోటిక్స్, కేరళ క్యాడవర్ డాగ్స్ సహాయక బృందాలు నిత్యం శ్రమిస్తున్నాయి. ఏడుగురు ఉన్నట్లుగా భావిస్తున్న డీ-1, డీ-2 వద్ద తవ్వకాలు చేపట్టారు.

# ప్రశాంత వాతావరణంలో హెూలీ పండుగ జరుపుకోవాలి

## అవాంఛనీయ ఘటనలను ప్రేరేపిస్తే కఠిన చర్యలు తప్పవు

## రణగొణ ధ్వనులను సృష్టిస్తూ ద్విచక్ర వాహనాలను నడిపితే ఉపేక్షించేది లేదు : బాపట్ల జిల్లా ఎస్పీ తుషార్ డూడి



రాయల్ జర్నలిజం(బాపట్ల) మార్చి 13: ఇతరులకు ఇబ్బంది కలుగకుండా ప్రశాంత వాతావరణంలో హెూలీ పండుగ జరుపుకోవాలని జిల్లా ఎస్పీ తుషార్ డూడి ఐపీఎస్ జిల్లా ప్రజలకు సూచించారు. రేపు జరగబోయే హెూలీ పండుగను పురస్కరించుకొని గురువారం జిల్లా ప్రజలకు హెూలీ పండుగ శుభాకాంక్షలు జిల్లా ఎస్పీ తెలిపారు. హెూలీ పండుగ సందర్భంగా జిల్లా వ్యాప్తంగా పటిష్ట పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేస్తున్నామని ఎస్పీ తెలిపారు. ఎక్కడ ఏటువంటి అవాంఛనీయ ఘటనలు చోటు చేసుకోకుండా నిఘా కోసం డ్రోన్ లను వినియోగిస్తున్నామన్నారు. ప్రధాన కూడళ్ళు, ముఖ్యమైన ప్రదేశాలలో, దేవాలయాల వద్ద మసీదుల వద్ద పోలీస్ పికెట్ లను ఏర్పాటు చేస్తున్నామన్నారు. రణగొణ ధ్వనులు సృష్టిస్తూ ఇతరులకు ఇబ్బంది కలిగించే విధంగా వ్యవహరించే వాహన చోదకులను ఉపేక్షించబోమని హెచ్చరించారు. అవాంఛనీయ ఘటనలను ప్రేరేపించే విధంగా వ్యవహరించిన, ఇతరులను రెచ్చగొట్టే విధంగా, మనోభావాలు దెబ్బతినే విధంగా వ్యాఖ్యలు చేసిన చట్టపరమైన కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. సోషల్ మీడియా పై నిఘా ఉంచామని తెలిపారు. అసంబద్ధ వదంతులను వ్యాపింప చేస్తే వారిని గుర్తించి తగిన చర్యలు తీసుకుంటామన్నారు. హెూలీ సందర్భంగా రంగులను చల్లుకునే సమయంలో ఇతరులకు బాటసారులకు, వాహన దారులకు ఇబ్బందులు కలగకుండా వారిపై రంగులు పడకుండా వ్యవహరించాలన్నారు. ప్రతి ఒక్కరూ మత సామరస్యాన్ని పాటిస్తూ ప్రశాంత వాతావరణంలో హెూలీ పండుగ జరుపుకోవాలని జిల్లా ప్రజలకు ఎస్పీ సూచించారు. ఏదైనా అవాంఛనీయ ఘటన చోటు చేసుకున్న, అత్యవసరంగా పోలీస్ సహాయం కావలసి ఉన్న వెంటనే టోల్ ఫ్రీ నెంబర్లు డయల్ 100/112 లకు (లేదా) స్థానిక పోలీసులకు కాల్ చేసి సమాచారం అందించాలన్నారు. సమాచారం అందించిన వారి వివరాలు గోప్యంగా వుంటాయని తెలిపారు

# శ్రీ ప్రసన్నాంజనేయ స్వామి తిరునాళ్ళకు పటిష్టమైన భద్రత ఏర్పాట్లు

## అవాంఛనీయ ఘటనలు చోటుచేసుకోకుండా డ్రోన్ లతో నిఘా

## ఆలయ పరిసర ప్రాంతాలను సీసీ కెమెరాలతో పర్యవేక్షణ: 650 మంది పోలీసులతో బందోబస్తు



రాయల్ జర్నలిజం(బాపట్ల) మార్చి 13: బాపట్ల జిల్లా అద్దంకి పోలీస్ స్టేషన్ పరిధిలోని సింగరకొండ శ్రీ ప్రసన్నాంజనేయ స్వామి తిరునాళ్ళకు పటిష్టమైన భద్రత ఏర్పాటు చేశామని జిల్లా ఎస్పీ తుషార్ డూడి తెలిపారు. గురువారం తిరునాళ్ల బందోబస్తు ఏర్పాట్లను జిల్లా ఎస్పీ స్వయంగా పరిశీలించారు. ఎటువంటి ఆవాంఛనీయ ఘటనలు చోటు చేసుకోకుండా తీసుకోవలసిన చర్యల గురించి పోలీస్ అధికారులకు పలు ఆదేశాలు జారీ చేశారు. వాహనాలను దారి మళ్లించే ప్రదేశాలను, పార్కింగ్ ప్రదేశాలను, భక్తులు దర్శనానికి వెళ్లడానికి ప్రవేశ ద్వారం నుండి ఏర్పాటు చేసిన క్యూలైన్ లను, పోలీస్ కంట్రోల్ రూమ్ ను, పోలీస్ అవుట్ పోస్ట్ ను పరిశీలించారు. ట్రాఫిక్ విధుల్లో వున్న సిబ్బంది అప్రమత్తంగా విధులు నిర్వహించాలన్నారు. ఏమాత్రం ఆ జాగ్రత్తగా ఉన్న ట్రాఫిక్ కు అంతరాయం ఏర్పడే అవకాశం ఉంటుందని హెచ్చరించారు. దేవాలయ ప్రవేశ ద్వారాల వద్ద క్యూలైన్ లలో విధులు నిర్వహించే పోలీస్ సిబ్బంది తోపులాటలు జరగకుండా చూసుకోవాలన్నారు. విద్యుత్ ప్రభల వద్ద ఎటువంటి అవాంఛనీయ ఘటనలు చోటు చేసుకోకుండా తగిన చర్యలు తీసుకోవాలన్నారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ సింగరకొండ శ్రీ ప్రసన్నాంజనేయ స్వామి తిరునాళ్ళకు సుమారు 2.5 లక్షల నుండి 3 లక్షల వరకు భక్తులు వచ్చే అవకాశం ఉందన్నారు. దానికి అనుగుణంగా మొత్తం సుమారు 650 మంది పోలీసులతో పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేశామన్నారు. వీరిలో 4 గురు డిఎస్పీలు 13 మంది సీఐలు 46 మంది ఎస్ఐలు ఉన్నారన్నారు. దొంగతనాలు ఇతర అవాంఛనీయ ఘటనలు చోటు చేసుకోకుండా దేవాలయం దాని పరిసర ప్రాంతాలలో మొత్తం 70 సీసీ కెమెరాలను ఏర్పాటు చేశామన్నారు. వాటిని పోలీస్ కంట్రోల్ రూమ్ కు అనుసంధానం చేసి పర్యవేక్షిస్తున్నామన్నారు. బహిరంగ ప్రదేశాలలో, పార్కింగ్ ప్రదేశాలలో నిఘా కోసం 2 డ్రోన్లను వినియోగించను న్నామన్నారు. భక్తులు రద్దీ ఎక్కువగా వుండే ప్రదేశాలలో దొంగతనాలకు పాల్పడే వారిని గుర్తించి అదుపులోకి తీసుకునేందుకు సాధారణ దుస్తులలో పోలీసులను నియమించడం జరుగుతుందన్నారు. ప్రజలకు పార్కింగ్, ట్రాఫిక్ సమస్యలు తలెత్తకుండా ప్రణాళిక బద్ధంగా తగిన ముందస్తు చర్యలు తీసుకున్నామన్నారు. శాంతిభద్రతలకు భంగం కలిగించే విధంగా వ్యవహరిస్తే వారిపై చట్టపరమైన కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్పీ హెచ్చరించారు. ప్రజలకు సహాయం అందించేందుకు దేవాలయ ప్రాంగణంలో పోలీస్ కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేయడం జరిగిందన్నారు.

రాయల్ జర్నలిజం
ROYAL JOURNLISAM

# ఆరోగ్యంగానే ఉన్నాను.. శ్రేయోభిలాషులు ఆందోళన పడవద్దు..

## కేంద్ర ఉక్కు, భారీ పరిశ్రమల శాఖ సహాయ మంత్రి భూపతిరాజు శ్రీనివాస వర్మ



కేంద్ర మంత్రి వర్మ మోకాలికి తగిలిన గాయాన్ని పరిశీలించి పలు సూచనలు ఇస్తున్న ఆర్థోపెడిక్ డాక్టర్ శివ శంకర్

భీమవరం (రాయల్ జర్నలిజం)మార్చి , 13 :: దేవుని దయ, కార్యకర్తలు, శ్రేయోభిలాషుల ఆశీర్వాదాలతో ఢిల్లీలో జరిగిన రోడ్డు ప్రమాదం నుండి స్వల్ప గాయాలతో బయటపడ్డాను అని కేంద్ర ఉక్కు, భారీ పరిశ్రమల శాఖ సహాయ మంత్రి భూపతిరాజు శ్రీనివాస వర్మ అన్నారు. భీమవరంలోని కేంద్ర మంత్రి నివాస వద్ద గురువారం విలేకరులతో వర్మ మాట్లాడారు. రోడ్డు ప్రమాదం జరిగిన తీరును వివరించారు. తాను ప్రయాణిస్తున్న కారును మరొక కారు ఢీకొనడంతో కారు పూర్తిగా ధ్వంసం అయిందని, అదృష్టవశాత్తు స్వల్ప గాయాలతో తాను ప్రమాదం నుండి బయట పడ్డాను అన్నారు. తన ఆరోగ్య పరిస్థితిపై ఎవరు ఆందోళన చెందవద్దు అని తాను ఆరోగ్యంగానే ఉన్నానని పేర్కొన్నారు. తన ఆరోగ్య పరిస్థితి తెలుసుకునేందుకు చాలా మంది కూటమి పార్టీల శ్రేయోభిలా షులు, మిత్రులు ఫోన్ చేస్తున్నారని, ఇంటికి వస్తున్నారని వారందరికీ ధన్యవాదాలు తెలుపుతున్నానని శ్రీనివాస వర్మ అన్నారు. కేంద్ర మంత్రి వర్మ మోకాలికి బలంగా గాయం తగలటం వల్ల కొద్దిరోజులు విశ్రాంతి తీసుకోవాలని వైద్యులు సూచించారు.

**కేంద్ర శ్రీనివాస వర్మను పరామర్శించి ఆరోగ్య పరిస్థితి అడిగి తెలుసుకున్న బిజెపి మాజీ రాష్ట్ర అధ్యక్షులు సోము వీర్రాజు**

ఢిల్లీలో బుధవారం జరిగిన రోడ్డు ప్రమాదంలో స్వల్ప గాయాలతో బయటపడ్డ కేంద్ర ఉక్కు, భారీ పరిశ్రమల శాఖ సహాయ మంత్రి భూపతిరాజు శ్రీనివాస వర్మను మాజీ బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు, జాతీయ కార్యవర్గ సభ్యులు సోము వీర్రాజు, భీమవరం మాజీ ఎమ్మెల్యే గ్రంధి శ్రీనివాస్ తోపాటు పలువురు శ్రేయోభిలాషులు, కూటమి పార్టీల నాయకులు గురువారం భీమవరంలోని భూపతిరాజు శ్రీనివాస వర్మ నివాసం వద్ద ఆయన్ని కలిసి పరామర్శించారు. శ్రీనివాస వర్మ ఆరోగ్య పరిస్థితి అడిగి తెలుసుకున్నారు. డాక్టర్ల సూచన మేరకు విశ్రాంతి తీసుకొని త్వరగా కోలుకోవాలని శ్రీనివాస వర్మకు సోము వీర్రాజు సూచించారు. కేంద్రమంత్రి వర్మను పరామర్శించిన వారిలో బిజెపి మహిళా మోర్చా రాష్ట్ర అధ్యక్షురాలు నిర్మల కిషోర్, ఉపాధ్యక్షురాలు ఎస్. ఆర్. ఆర్. పి సుభద్ర దేవి, వైసిపి సీనియర్ నాయకులు కామన నాగేశ్వరరావు, విశ్వహిందూ పరిషత్ రాష్ట్ర అధ్యక్షులు వి.వెంకటే శ్వర్లు, ఉపాధ్యక్షులు వేణుగో పాల రాజు, టిడిపి రాష్ట్ర కార్యదర్శి కోళ్ల నాగేశ్వరరా వు, డిఎన్ఆర్ కాలేజీ సెక్రటరీ గాదిరాజు బాబు, బిజెపి జిల్లా అధ్యక్షురాలు శ్రీమతి ఐ. శ్రీదేవి, మాజీ జిల్లా అధ్యక్షులు తాతాజీ, నర్సాపురం పార్లమెం ట్ కన్వీనర్ పేరిచర్ల సుభాష్ రాజు,బిజెపి తాడేపల్లిగూడెం నియోజవర్గ కన్వీనర్ ఈతకో ట తాతాజీ, బిజెపి భీమవరం నియోజకవర్గ కన్వీనర్ కాగిత సురేంద్ర, శ్రీ విష్ణు కాలేజీ సొసైటీ డైరెక్టర్ అడ్మిన్ జె. ప్రసాద్ రాజు, డైరెక్టర్ స్టూడెంట్స్ ఎఫైర్స్ పి శ్రీనివాసరాజు, రమేష్ రాజు, పెద్ద సంఖ్యలు శ్రేయోభిలా షులు,కూటమి పార్టీల నాయకులు ఉన్నారు. కేంద్ర మంత్రి వర్మ మోకాలికి తగిలిన గాయాన్ని ప్రముఖ ఆర్థోపెడిక్ డాక్టర్ శివ శంకర్ పరిశీలించారు. మోకాలికి బలంగా గాయం తగిలిందని అయితే ప్రమాదం లేదని, కొద్దిరోజులు విశ్రాంతి తీసుకోవాలని కేంద్రమంత్రి వర్మకు డాక్టర్ శివ శంకర్ సూచించారు.

కేంద్రమంత్రి వర్మ ఆరోగ్య పరిస్థితిని ఫోన్ ద్వారా అడిగి తెలుసుకున్నారు శ్రీ విష్ణు విద్యా సంస్థల చైర్మన్ విష్ణు రాజు కేంద్ర మంత్రి వర్మ త్వరగా కోలుకోవాలని విష్ణు రాజు ఆకాంక్షించారు.

# బీసీలు గర్వించ దగ్గ కవయిత్రి మొల్ల :డాక్టర్ చప్పిడి



కాకినాడ రూరల్ (రాయల్ జర్నలిజం)మార్చి , 13 : బీసీలు గర్వించదగ్గ మంచి కవయిత్రి సుమారు 500 సంవత్సరాల క్రితమే రామాయణాన్ని సంస్కృ తం నుంచి తెలుగులోకి అనువదించిన మహా కవయిత్రి మొల్ల ఈమె కడప జిల్లాలో గోపవరం గ్రామానికి చెందినది గా శ్రీకృష్ణదేవరా యల ఆస్థానంలో ఉన్న కవయి త్రిగా చరిత్ర చెబుతున్నది కుమ్మరి అనే శాలివాహన బీసీ కులానికి చెందిన ఈమె ఆంధ్ర రాష్ట్రానికే కాదు భారత వన్ కి వన్నెతెచ్చిన మహాకవిత్రి అని శెట్టిబలిజ వెల్ఫేర్ అండ్ డెవలప్మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్ డా. చప్పుడు వెంకటేశ్వరరావు అన్నారు. కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా జాయింట్ కలెక్టరు రాహుల్ మీనా విచ్చేసి గజ మాలతో ఆమె కాంస్య విగ్రహానికి నివాళులు అర్పించారు. కార్యక్రమం లో జగదీష్ పద్మశాలి కార్పొరేషన్ డైరెక్టర్ జయ కృష్ణ, రజక కార్పొరేషన్ డైరెక్టర్ మెంటారావు, కుమ్మరి సంఘ అధ్యక్షులు శ్రీనివాసరావు వీరభద్ర రావు గారు రాంబాబు శాలివాహన సంఘ నాయకులు అనేకమంది పెద్ద ఎత్తున మహిళలు పాల్గొన్నారు తదుపరి చీరలు పంచి అన్నప్రసాద వితరణ కూడా జరిగింది. కార్యక్రమ ంలో రూరల్ ఎంఆర్ఓ బీసీ కార్పొరేషన్ కు చెందిన ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు

# అర్హులందరికీ సంక్షేమ ఫలాలు

## క్షేత్రస్థాయిలో సమస్యలన్నీ పరిష్కరిస్తాం

## మన గ్రామం -మన మంత్రి కార్యక్రమంలో కూటమి పార్టీ నాయకులు వాసంశెట్టి సత్యం




కె.గంగవరం (రాయల్ జర్నలిజం)మార్చి , 13 :ప్రజాస్వామ్య వ్యవస్థలో ప్రజలే ప్రభువులని,వారి అభీష్టం మేరకే కూటమి ప్రభుత్వం పాలన సాగిస్తుందని కూటమి పార్టీ సీనియర్ నాయకులు,రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ తండ్రి వాసంశెట్టి సత్యం అన్నారు. మంత్రి సుభాష్ ఆదేశాల మేరకు రామచ oద్రపురం నియోజవర్గంలోని గ్రామా ల్లో ఉన్న సమస్యలను తెలుసుకొని తక్షణం పరిష్కరిం చేందుకుగాను "మన గ్రామం -మన మంత్రి" (ప్రజా సమస్యల పరిష్కార వేదిక) పేరుతో ప్రజల వద్దకే వెళ్లి వారి సమస్యలు తెలుసుకుని పరిష్కరించే కార్యక్రమంలో భాగంగా గురువారం బ్రహ్మపురి, మసకపల్లి, భట్లపాలిక, తాళ్లపోడి,పేకేరు గ్రామాలలో సుడిగాలి పర్యటన చేసి అనంతరం జరిగిన సమావేశాల్లో వాసంశెట్టి సత్యం ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. తొలుత గ్రామాల్లో వివిధ శాఖల అధికారుల సమక్షంలో ప్రజల సమస్యలు అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా బ్రహ్మపురి, మసకపల్లి గ్రామాల్లోని పలువురు ప్రజలు తమ గ్రామంలో వేసవి కాలంలో తాగునీటి సమస్య ఎదుర్కొంటు న్నామని, స్మశాన వాటికల్లో సౌకర్యాలు లేవని, సిసి రోడ్లు నిర్మించాలని, డ్రైన్ ల పూడికలు తీయించాలని తమ సమస్యలు విన్నవించారు.అలాగే భట్లపాలెం గ్రామంలో జరిగిన సమావేశంలో పెద్ద ఎత్తున గ్రామ ప్రజలు హాజరై సమస్యలు తెలిపారు. త్రాగునీటి సమస్యకు తక్షణం పరిష్కారం చూపించాలని, విద్యుత్ లో వోల్టేజ్ సమస్య, గృహ నిర్మాణం కోసం రుణాలు మంజూరు, ఆక్రమణ లకు గురైన మంచినీటి చెరువును పరిరక్షిం చాలని కోరుతూ పలువురు విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా వాసంశెట్టి సత్యం మాట్లాడుతూ ఆయా గ్రామాలకు సంబంధిం చిన సమస్యలపై అధికారులు అంచనాలు రూపొందించి ఇస్తే, మంత్రి సుభాష్ గారి దృష్టికి తీసుకెళ్లి సమస్యలన్నీ యుద్ధ ప్రాతిపదికన పరిష్కరిం చేందుకు కృషి చేస్తామని హామీ ఇచ్చారు. మంత్రి సుభాష్ శాసనసభ సమావేశాల్లో బిజీగా ఉన్నందున మంత్రి సుభాష్ తరఫున ప్రతినిధిగా హాజరైనట్లు చెప్పారు.తక్షణం మంచినీటి సమస్యను పరిష్కరించే దిశగా మంత్రి సుభాష్ తక్షణ చర్యలు గైకొంటారని వివరించారు.భట్లపాలిక గ్రామానికి జల జీవన్ మిషన్ ద్వారా రూ.1 కోటి నిధులు మంజూరయ్యా అని, ఇవి కాకుండా ఇప్పటికే రూ.25 లక్షలతో పనులు చేపట్టామని ఆర్డబ్ల్యూ ఎస్ అధికారులు వివరిం చారు.లో వోల్టేజ్ సమస్యను కూడా పరిష్కరిం చేందుకు ప్రతిపాదనలు సిద్ధం చేయాలని అధికారులను కోరారు. జగనన్న కాలనీల్లో జరిగిన అవినీతి అక్రమాలపై నిగ్గు తేల్చాలని కూటమి నాయకులు రవ్వా నాగభూషణం,కాటే సుబ్రహ్మణ్యంలు సభలో ఫిర్యాదు చేశారు. సమస్యలన్నీ పరిష్కరించేదుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు.ప్రభుత్వ పరంగానే కాకుండా, "సత్యం వాసంశెట్టి ఫౌండేషన్" ద్వారా నిరుపేద విద్యార్థుల చదువుకు, నిరుద్యోగులకు ఉపాధి కల్పన,ఆరోగ్య సమస్యలు ఉన్నవారికి మెరుగైన చికిత్స కోసం మంత్రి సుభాష్ వ్యక్తిగతంగా సహాయం చేసేందుకు సిద్ధంగా ఉన్నారని తెలిపారు. ప్రభుత్వం మహిళలకు జీవనోపాధి కోసం కుట్టు మిషన్ శిక్షణా కార్యక్రమాన్ని అమలు చేస్తుందని ఆ కార్యక్రమాన్ని వినియోగించుకోవాలని సత్యం కోరారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు, కూటమి నాయకులు, ఆయా గ్రామాల సర్పంచులు,ప్రజలు పాల్గొన్నారు.

# ఆతుకూరి మొల్లమాంభ చిత్రపటానికి ఘన నివాళ్ళు అర్పించిన జిల్లా కలెక్టర్ జె. వెంకట మురళి



రాయల్ జర్నలిజం(బాపట్ల) మార్చి 13:సామాన్య ప్రజలను ఆకట్టుకునే విధంగా మొల్ల రామాయణాన్ని రచించారని జిల్లా కలెక్టర్ జె. వెంకట మురళి అన్నారు. గురువారం స్థానిక కలెక్టరేట్ లో కవియిత్రి ఆతుకూరి మొల్లమాంభ జయంతిని పురస్కరించుకొని ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి జిల్లా కలెక్టర్ ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ మొల్లమాంభ కడప జిల్లా బద్వేలు గ్రామంలో జన్మించారని ఆయన అన్నారు. మొల్ల అంటే జాస్మిన్ అని అర్థమని ఇది దేవునికి ఇష్టమైన పువ్వని ఆయన అన్నారు. కవిత్రి ఆతుకూరి మొల్లమాంబ రచించిన మొల్ల రామాయణం ఎంతో సరళంగా ఉంటుందని ఆయన అన్నారు. మొల్ల రామాయణం లో చాలా సరళమైన తెలుగు పదాలను ఉపయోగించి సంస్కృత పదాలను తక్కువగా వినియోగించా రన్నారు. మల్ల కవిత్వం నాలుకపై తేనెలా ఉంటుందని తేనె నాలుకకు తగిలిన వెంటనే అనుభూతి చెందినట్లుగానే ఉంటుందని ఆయన అన్నారు. మొల్ల శ్రీనాథ మరియు విజయనగర సామ్రాజ్యం లోని కవులకు సమకాలి కురాలుగా నిలి చారన్నారు. స్వేచ్ఛ సమానత్వం లేని రోజుల్లో బాగా చదువుకొని మల్ల రామాయణాన్ని రచించారని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి.జి గంగాధర్ గౌడ్, జిల్లా వెనుకబడిన వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ అధికారి శివలీల, జిల్లా పౌర సంబంధాల అధికారి మోహన్ రాజు తదితరులు పాల్గొన్నారు.

# జనసేన జయకేతనం సభకు అన్ని ఏర్పాట్లు పూర్తి



పిఠాపురం (రాయల్ జర్నలిజం)మార్చి , 13 :జనసేన పార్టీ 12వ ఆవిర్భావ దినోత్సవంనకు సంబంధించి సభను భారీ ఎత్తున ఏర్పాటు చేయనున్నారు ఈ సభ పిఠాపురం మండలంలోని చిత్రాడ గ్రామంలో భారీ ఎత్తున నిర్వహించనున్నారు. శుక్రవారం జరిగే ఈ సభకు లక్షలాదిమంది జనసైనికులు వస్తారని అంచనా వేస్తున్నారు. డిజైన్లతో ఏర్పాటు చేసిన స్టేజి అందర్నీ ఆకట్టుకున్నాయి. సభకు హాజరయ్యే వాళ్లకు కనిపించేలా పలు స్క్రీన్లను బారీ స్థాయిలో ఏర్పాటు చేశారు. ఇప్పటికే జనసేన అధినేత పవన్ కళ్యాణ్ మినహా అన్ని స్థాయిల్లో ఉన్న జనసేన నాయకులు హాజరయ్యారు.

# జిల్లాలో ఘనంగా తొలి తెలుగు కవయిత్రి మొల్ల జయంతి వేడుకలు



కాకినాడ (రాయల్ జర్నలిజం)మార్చి , 13 :వాల్మీకి సంస్కృతంలో రచించిన రామాయణాన్ని పామరులకు సైతం అర్థమయ్యే రీతిలో తెలుగులో రచించిన మొట్టమొదటి తెలుగు కవయిత్రిగా మొల్లమాంబ ప్రసిద్ధికెక్కిందని జిల్లా జాయింట్ కలెక్టర్ రాహుల్ మీనా పేర్కొన్నారు. కవయిత్రి ఆతుకూరి మొల్లమాంబ (మొల్ల) జయంతి సందర్భంగా జిల్లా వెనకబడిన తరగతుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో గురువారం కాకినాడ రూరల్ మండలం స్థానిక బోట్ క్లబ్ వద్ద గల ఆమె విగ్రహానికి జాయింట్ కలెక్టర్ రాహుల్ మీనా, కాకినాడ రూరల్ నియోజకవర్గ శాసనసభ్యులు పంతం నానాజీ, అధికారులు ఇతర ప్రజాప్రతినిధులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం శాలివాహన సంఘం ప్రతినిధులు ఆధ్వర్యంలో మహిళలకు చీరలు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా జేసీ రాహుల్ మీనా మాట్లాడుతూ 15వ శతాబ్దంలో సమాజంలోని అసమానతులను సైతం ఎదిరించిన వీర వనిత మొల్లమాంబ అని పేర్కొన్నారు. పండితులకే కాకుండా పామరులకు అర్థమయ్యే రీతిలో రామాయణాన్ని రచించి ప్రజలకు అందజేసిన కవయిత్రి మొల్ల మాంబ గొప్ప దార్శనికురాలని జేసీ కోనియాడారు. కాకినాడ రూరల్ శాసనసభ్యులు పంతం నానాజీ మాట్లాడుతూ మొల్లమాంబ జయంతి సందర్భంగా బీసీ సంక్షేమం, శాలివాహన సంఘం ఏర్పాటు చేసిన మొల్ల జయంతి వేడుకల్లో భాగంగా కావడం చాలా ఆనందంగా ఉందన్నారు. మొల్ల తనలోని కవితా చాతుర్యంతో ఐదు రోజుల్లోనే రామాయణాన్ని రచించి తెలుగులో మొదటి కవిత్రిగా ఘనత సాధించారని ఆయన పేర్కొన్నారు. ఇటువంటి మహానుభావుల చేసిన సేవాలను నేటి తరానికి తెలిసే విధంగా రాష్ట్ర ప్రభుత్వం మొల్ల జయంతిని అధికారంగా చేయడం గొప్ప శుభ పరిణామం అని ఆయన తెలిపారు. శాలివాహన సంఘం వారికి ఏ ఇబ్బంది వచ్చినా తాను ఎప్పుడు అందుబాటులో ఉంటానాని ఆయన తెలిపారు.కార్యక్రమంలో బీసీ సంక్షేమ శాఖ అధికారిని కె.లిల్లీ, బీసీ కార్పొరేషన్ ఈడీ ఎ.శ్రీనివాసరావు, జిల్లా పౌర సంబంధాల అధికారి డీ.నాగార్జున, కాకినాడ రూరల్ మండలం తహసిల్దార్ ఎస్ఎల్ఎన్ కూమారి,శాలివాహన సంఘం నాయకులు, ఇతర ప్రజాప్రతినిధులు ప్రజాసంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు .

# ఏపీలో మహిళలకు ఆఖరి అవకాశం.. ప్రభుత్వం ఉచితంగా ఇస్తోంది, వెంటనే దరఖాస్తు చేస్కోండి

అమరావతి :ఏపీ ప్రభుత్వం ఏడాదికి ఉచితంగా మూడు సిలిండర్లు అందిస్తున్న దీపం 2 పథకంపై కీలక ప్రకటన చేసింది. మహిళలకు మరో ఆఖరి అవకాశం కల్పిస్తున్నట్లు అధికారులు తెలిపారు. ఉచిత గ్యాస్ సిలిండర్ ఇప్పటి వరకు తీసుకోనివారిని అప్రమత్తం చేస్తూ.. ఈ నెలాకఋలోగా మొదటి సిలిండర్ బుక్ చేసుకోవాలని సూచిస్తున్నారు. ఒక ఉచిత సిలిండర్ మిస్ అయ్యే అవకాశం ఉందంటున్నారు.ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం దీపం-2 పథకాన్ని ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తోంది. ఈ పథకంలో ఉచిత గ్యాస్ సిలిండర్ ఇప్పటి వరకు తీసుకోనివారిని అలర్ట్ చేశారు అధికారులు. ఇప్పటి వరకు గ్యాస్ సిలిండర్ తీసుకోని వారు.. ఈ నెలఖారులోగా మొదటిది బుక్ చేసుకోవాలని ఆంధ్రప్రదేశ్ పౌర సరఫరాల శాఖ కమిషనర్ సౌరభ్ గౌర్ సూచించారు. బుక్ చేసుకోని పక్షంలో లేదంటే మూడు సిలిండర్లలో ఒకటి కోల్పోతారని చెప్పారు. ఏప్రిల్ నుంచి రెండో సిలిండర్ బుకింగ్‌లు ప్రారంభమవుతా



యని గుర్తు చేశారు. ఈ పథకం కింద ఇప్పటివరకు 97 లక్షల మంది లబ్ధిదారులు ఉచిత గ్యాస్ బుక్ చేసుకున్నట్లు తెలిపారు. ఇప్పటి వరకు గ్యాస్ బుక్ చేసుకోనివారికి ఇది ఆఖరి అవకాశం అంటున్నారు.సూపర్ సిక్స్ పథకాల్లో భాగంగా ప్రభుత్వం ఉచిత గ్యాస్ సిలిండర్ల పంపిణీ పథకాన్ని గతేడాది అక్టోబరు 31 నుంచి ప్రారంభించిన సంగతి తెలిసిందే. ఒకవేళ దీపం పథకం లబ్ధిదారులు ఈకేవైసీ చేసుకోకున్నా, గ్యాస్ ఏజెన్సీలో వివరాలు సరిగ్గా ఇవ్వకపోని కారణంగా రాయితీ అందంద లేదు. అసలు దీపం-2 పథకం లబ్ధిదారులు అర్హత ఉందా? లేదా? అని సరిచేసుకోవాల్సిన అవసరం ఉందని అధికారులు చెబ్నుతన్నారు. ఈ దీపం 2 పథకానికి రేషన్‌కార్డు ప్రామాణికంగా తీసుకున్నారు. అలాగే కుటుంబ సభ్యుల్లో ఎవరి పేరిట కనెక్షన్ ఉందో వారి పేరు కచ్చితంగా రేషన్ కార్డులో ఉంటేనే రాయితీ వర్తిస్తుందన్న సంగతి గుర్తు పెట్టుకోవాలి. అలాగే గ్యాస్ ఏజెన్సీలో ఈకేవైసీ తప్పనిసరిగా చేసుకోవాలి. అప్పుడే ఉచిత గ్యాస్ సిలిండర్ రాయితీ పొందొచ్చు. అంతేకాదు గ్యాస్ డెలివరీ బాయ్స్ మొబైల్ ఫోన్ ద్వారా, ఆన్‌లైన్‌లో, గ్యాస్ ఏజెన్సీలకు వెళ్లి ఈకేవైసీ చేసుకోవచ్చు. 'ఈకేవైసీ చేసుకోకపోయినా, ప్రతినెలా రేషన్ తీసుకోకపోయినా, 300 యూనిట్లకు పైగా విద్యుత్తు వినియోగం, కారు ఉండటం, ప్రభుత్వ ఉద్యోగైన వారికి దీపం పథకం వర్తించదు' అని అధికారులు చెబుతున్నారు. ఏపీ ప్రభుత్వం ఏడాదికి మూడు సిలిండర్లు పంపిణీ చేస్తుంది. గతేడాది అక్టోబరు 29నుంచి ఉచిత గ్యాస్ సిలిండర్లు బుక్ చేసుకునే అవకాశాన్ని ప్రభుత్వం కల్పించింది. అయితే కొందరికి మాత్రం రాయితీ డబ్బులు ఇప్పటికీ బ్యాంక్ అకౌంట్‌లోకి జమ కాలేదంటున్నారు. దీపం 2 లబ్ధిదారులు ఆన్‌లైన్‌లో లేదా డీలర్ దగ్గరకు కెళ్లి గ్యాస్ బుక్ చేసుకోవచ్చు. సిలిండర్ అందాక 48 గంటల్లో ఆయా ఇంధన సంస్థలే రాయితీ డబ్బుల్ని లబ్ధిదారుల బ్యాంక్ ఖాతాలో జమ చేస్తాయి. సమస్యలుంటే 1967 (టోల్ ఫ్రీ) నంబరుకు ఫోన్ చేయొచ్చు. అలాగే రాష్ట్రవ్యాప్తంగా గ్రామ/వార్డు సచివాలయాల్లో, తహసీల్దారు కార్యాలయాల్లో పౌర సరఫరాల అధికారుల్ని సంప్రదించవచ్చు.

## ఏపీలో కొత్తగా హైవే.. ఈ రూట్‌లో రెండు లైన్లుగా, సర్వేకు రెడీ..



అమరావతి :ఏపీలో రోడ్లకు సంబంధించిన పనుల్ని ప్రభుత్వం వేగవంతం చేసింది. ఈ మేరకు రాష్ట్రవ్యాప్తంగా పలు రోడ్లను పీపీపీ (ప్రభుత్వ ప్రైవేట్ భాగస్వామ్యం) విధానంలో విస్తరిస్తున్నారు. ఈ మేరకు ప్రభుత్వం రాష్ట్రవ్యాప్తగా పలు రోడ్లును స్టేట్ హైవేలుగా విస్తరిస్తోంది. ఈ క్రమంలో మరో ప్రధాన రోడ్డును పీపీపీ విధానంలో విస్తరించేందుకు సర్వే చేపట్టబోతున్నారు. అంతేకాదు భూసేకరణ ఇతర పనుల్ని మరింత వేగవంతం చేశారు ప్రభుత్వ అధికారులు.ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం రోడ్ల నిర్మాణం కోసం సరికొత్త విధానాన్ని అమలు చేస్తోంది. ప్రభుత్వ, ప్రైవేట్ భాగస్వామ్యం (పీపీపీ)కింద మరో ప్రధాన రహదారిని విస్తరించేందుకు సిద్ధమయ్యారు. ఇటీవల ఆయా రోడ్ల విస్తరణ, నిర్మాణాలపై జాబితా విడుదలైంది. ఈ క్రమంలో పీపీపీ కింద ఉమ్మడి విశాఖపట్నం జిల్లాలో భీమునిపట్నం- నర్సీపట్నం రోడ్డు అభివృద్ధికి సంబంధించి సర్వేకు సిద్ధమయ్యారు. ఈ రోడ్డును స్టేట్ హైవేగా రెండు లైన్లతో విస్తరించబోతున్నారు.. ఈ మేరకు ఎల్‌ఈఏ సంస్థ ముందుకు వచ్చింది. ఈ స్టేట్ హైవేకు రెండు వైపులా భూములు, స్థలాలు ఇస్తున్నవారి వివరాలు సేకరించేందుకు సిద్ధమయ్యారు. చోడవరం ఎమ్మెల్యే కేఎస్ఎన్ఎస్ రాజు నాలుగు మండలాల రెవెన్యూ అధికారులతో సమావేశం నిర్వహించి సమీక్ష చేశారు. మార్కింగ్, స్థలాల వివరాలు, నిర్వాసితులకు నష్టపరిహారం చెల్లించేందుకు నివేదికను సిద్ధం చేయాలని సూచనలు చేశారు.అలాగే జిల్లాలోనే రెండవ ప్యాకేజీలో సబ్బవరం-నర్సీపట్నం (బీఎన్) రోడ్డును పీపీపీ పద్ధతిలో నిర్మించేందుకు ఎల్‌ఈఏ సంస్థ ముందుకురాగా.. డీపీఆర్ సిద్ధమవుతోంది. ఈ రోడ్డు దాదాపు 81 కిలోమీటర్లు రెండు లైన్లుగా సబ్బవరం నుంచి చోడవరం, వడ్డాది, కొత్తకోట మీదుగా నర్సీపట్నం వరకు నిర్మించాలని ప్లాన్ చేశారు. ఈ రోడ్డులో నదులు, గెడ్డలు, వాగలు, పంట కాలువలు ఉన్నాయి.. అందుకే వాటిపై అవసరమైన చోట బ్రిడ్జిలతో పాటుగా కల్వర్టులు నిర్మించనున్నారు. ఈ రోడ్డు నిర్మాణం పూర్తైన తర్వాత సదరు కాంట్రాక్ట్ సంస్థ 30 ఏళ్ల పాటూ వాహనదారుల నుంచి టోల్ ఫీజు వసూలు చేస్తుంది. ఈ రోడ్డుకు సంబంధించి జిరాయితీ భూములకు ఏపీ ప్రభుత్వం పరిహారం చెల్లించనుంది. ఈ రోడ్డు నిర్మాణ వ్యయంలో 40శాతం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు భరించనుండగా.. మిగిలిన వ్యయం ఎల్‌ఈఏ సంస్థ భరించనుంది. మొత్తం మీద ఈ రెండు కలకమైన రోడ్లకు సంబంధించి పనుల్ని వేగవంతం చేయనున్నారు. ఈ రెండు రోడ్లు మాత్రమే కాదు.. ఉత్తరాంధ్రలో మరికొన్ని ప్రధాన రహదారుల్ని కూడా పీపీపీ విధానంలో విస్తరించాలని ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకున్న సంగతి తెలిసిందే.

## ఆరేళ్లయినా.. ఆ సూట్‌కేస్‌ను ఇప్పటికీ తెరవలేదు..

అమరావతి : 2019 వరల్డ్ కప్ జట్టు నుంచి అంబటి రాయుడ్ని చివరి నిమిషంలో తప్పించడం అప్పట్లో తీవ్ర చర్చనీయాంశమైన సంగతి తెలిసిందే. నాలుగో స్థానానికి రాయుడే సరైన ఆటగాడు అని విరాట్ కోహ్లి లాంటి స్టార్ ప్లేయర్ సైతం చెప్పడంతో.. మనోడు ప్రపంచ కప్ ఆడటం ఖాయమని భావించారంతా. కానీ ఊహించని రీతిలో రాయుణ్ని పక్కనబెట్టి.. త్రీడీ ప్లేయర్ అనే కారణంతో తమిళనాడుకు చెందిన విజయ్ శంకర్‌ను ఎంపిక చేశారు. దీంతో తీవ్ర నిరాశకు లోనైన రాయుడు వరల్డ్ కప్ చూసేందుకు త్రీడీ కళ్లద్దాలు ఆర్డర్ పెట్టానంటూ సెటైరికల్‌గా ట్వీట్ వేశాడు.వరల్డ్ కప్ లాంటి మెగా టోర్నీలో బరిలోకి దిగబోతున్నానే ఉత్సాహంతో ఉన్న రాయుడు.. చివరి నిమిషంలో సెలక్టర్లు ఇచ్చిన షాక్ నుంచి కోలుకోవడానికి చాలా టైం పట్టింది. రాయుడితోపాటు ఆయన భార్య, ఇతర కుటుంబ సభ్యులను ఇది ఎంతగానో బాధించింది.వరల్డ్ కప్ జట్టులో చోటు దక్కకపోవడం ఎంతో కఠినంగా అనిపించిందన్న రాయుడు.. అంతకు ముందు న్యూజిలాండ్ సిరీస్‌లో తాను బాగా ఆడానన్నాడు. తనను ఎందుకు తప్పించారనే వివరణ లేదన్నాడు.వరల్డ్ కప్ ఆడటం కోసం రాయుడికి కిట్ బ్యాగ్, సూట్ కేస్ కూడా వచ్చాయని (బీసీసీఐ పంపించిందని) ఆయన సతీమణి విద్య తెలిపారు. అయితే వాటిని ఇప్పటి దాకా ఓపెన్ చేయలేదన్నారు. ఎలా వచ్చాయో అలాగే వాటిని స్టోర్ రూమ్‌లో పెట్టామన్నారు. రాయుడు వరల్డ్ కప్ కచ్చితంగా ఆడబోతున్నాడని తాము బలంగా విశ్వసించామని ఆమె తెలిపారు. 'తాను ఎంతో కష్టపడి ఆడిన తర్వాత.. వరల్డ్ కప్ టూర్ కోసం దుస్తులు రెడీ చేసుకొని.. వీసా ఉండి కూడా.. జాబితాలో పేరు లేదని తెలియడం ఎంతో బాధగా అనిపించింది' అని రాయుడు సతీమణి తెలిపారు.'ఆ వరల్డ్ కప్ సెమీఫైనల్లో న్యూజిలాండ్ చేతిలో భారత్ ఓడిపోయింది. ఆ మ్యాచ్‌లో రాయుడు ఉంటే టీమిండియా గెలిచేదని నాకు అనిపించింది.. అంతకు 2-3 నెలల ముందే టీమిండియా కష్టాల్లో ఉన్నప్పుడు రాయుడు జట్టును గెలిపించాడు' అని అంబటి రాయుడి క్లోజ్ ఫ్రెండ్ ఒకరు అభిప్రాయపడ్డారు.రాయుడికి వరల్డ్ కప్‌లో చోటు దక్కకపోవడానికి నాటి బీసీసీఐ చీఫ్ సెలక్టర్ ఎమ్మెస్కే ప్రసాద్ కారణమనే ప్రచారం జరిగింది. అయితే తనను జట్టులోకి తీసుకోకపోవడానికి ఎమ్మెస్కే ఒక్కడే కారణం కాదని రాయుడు అభిప్రాయపడ్డారు. చీఫ్ సెలక్టర్ ఒక్కరే జట్టును ఎంపిక చేయలేరన్నారు. అయితే తన ప్లేస్‌లో మంచి బ్యాటర్‌ను జట్టులోకి తీసుకొని ఉంటే బాగుండేదన్నారు.తనకు విరాట్ కోహ్లి ఎంతో అండగా నిలిచాడని అంబటి రాయుడు తెలిపారు. కోహ్లి కూడా ఎంతో చిన్న స్థాయి నుంచి వచ్చాడని రాయుడు గుర్తు చేశారు. కోహ్లికి నచ్చకపోవడం వల్లే తనను జట్టు నుంచి తప్పించారనే ప్రచారంలో నిజం లేదని రాయుడు చెప్పారు.

## తిరుమలలో వారికి అనుమతి ఇవ్వొద్దు.. టీటీడీకి ఏపీ హైకోర్టు కీలక ఆదేశాలు

అమరావతి :తిరుమలను కాంక్రీట్ జంగిల్‌గా మారనీయొద్దని వ్యాఖ్యానించింది హైకోర్టు. కొండపై భవన నిర్మాణాల విషయంలో మరింత అలర్ట్‌గా ఉండాలని సూచించింది. ధార్మిక సంస్థల పేరుతో ఎలాపడితే అలా నిర్మాణాలు చేస్తామంటే కుదరదని.. అక్రమ నిర్మాణాలను అనుమతిస్తుంటే కొన్నాళ్లకు అటవీప్రాంతం కనుమరుగవుతుందని వ్యాఖ్యానించింది. ఈ మేరకు ఏపీ హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ధీరజ్‌సింగ్ ఠాకూర్, జస్టిస్ చీమలపాటి రవితో కూడిన ధర్మాసనం నోటీసులు జారీచేసింది.కలియుగ ప్రత్యక్ష దైవం శ్రీవారు కొలువై ఉన్న తిరుమల క్షేత్రాన్ని కాంక్రీట్ జంగిల్ కానీయొద్దని ఏపీ హైకోర్టు వ్యాఖ్యానించింది. తిరుమల కొండపై భవన నిర్మాణాలపై నిరంతరం ఓ కన్నేసి ఉంచాలని టీటీడీ అధికారుల్ని ఆదేశించింది. కొండపై ఇలా వరుసగా అక్రమ నిర్మాణాలను అనుమతిస్తే.. కొంత కాలం తర్వాత అక్కడి అటవీప్రాంతం కనుమరుగయ్యే ప్రమాదం ఉందని హైకోర్టు ఆందోళన వ్యక్తం చేసింది. ఇకపై ధార్మిక సంస్థలమని చెప్పుకొంటూ ఇష్టారాజ్యంగా తిరుమలలో నిర్మాణాలు చేపడితే కఠినంగా వ్యవహరిస్తామని హెచ్చరించింది. ఈ మేరకు ఈ వ్యవహారంపై పూర్తి వివరాలతో కౌంటర్ దాఖలు చేయాలని ఆంధ్రప్రదేశ్ దేవాదాయశాఖ ముఖ్యకార్యదర్శి, టీటీడీ ఈవో, పలు మఠాలకు నోటీసులు జారీ చేసింది.తిరుమలలో ఇష్టానుసారంగా ధార్మిక సంస్థలు నిర్మాణాలు చేపడుతున్నారని.. అయినా టీటీడీ అధికారులు చర్యలు తీసుకోవడం లేదని తిరుపతికి చెందిన మహేష్ హైకోర్టును ఆశ్రయించారు. ఆ నిర్మాణాలు జరగకుండా టీటీడీ ఆదేశాలు ఇవ్వాలని పిల్‌లో కోరారు. ఇరుపక్షాల వాదనల్ని హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ధీరజ్‌సింగ్ ఠాకుర్, జస్టిస్ చీమలపాటి రవితో కూడిన ధర్మాసనం వినింది. హైకోర్టు ఓ మఠం చేపట్టిన అక్రమ నిర్మాణం విషయంలో ఉత్తర్వుల మేరకు ఇటీవల చర్యలు తీసుకున్న విషయాన్ని టీటీడీ తరఫున లాయర్ సుమంత్ హైకోర్టు ధర్మాసనానికి గుర్తు చేశారు.

తిరుమల శ్రీవారి కళ్యాణోత్సవం

ఈ నెల 15 వ తేదీన వెంకటపాలెం శ్రీవారి ఆలయ ప్రాంగణం లో జరుగనున్న శ్రీనివాస కల్యాణానికి సంబంధించిన అన్ని పనులను సకాలంలో పూర్తి చేయాలని టీటీడీ ఈవో జె శ్యామలరావు అధికారులను ఆదేశించారు. అమరావతిలోని వెంకటపాలెంలో ఉన్న శ్రీవారి ఆలయ ప్రాంగణంలో టీటీడీ అధికారులు, గుంటూరు జిల్లా అధికారులతో జిల్లా కలెక్టర్ నాగలక్ష్మితో కలసి ఆయన సమన్వయ సమావేశం నిర్వహించారు. శ్రీనివాస కళ్యాణంపై వెంకటపాలెం సమీపంలోని గ్రామాల్లో టీటీడీ ప్రచారం రథం ద్వారా పెద్ద ఎత్తున ప్రచారం నిర్వహించాలన్నారు. భక్తులకు ఇబ్బందులు లేకుండా కళ్యాణ వేదిక పరిసరాలలో అవసరమైన గ్యాలరీలు, క్యూ లైన్లు ఏర్పాటు చేయాలని ఆదేశించారు. శ్రీవారి ఆలయం, కళ్యాణ వేదిక పరిసరాల్లో భక్తులను ఆకట్టుకునేలా విద్యుత్ అలంకరణలు చేపట్టాలన్నారు. అదేవిధంగా శ్రీవారి ఆలయానికి విచ్చేసి భక్తులు సులభతరంగా స్వామివారిని దర్శించుకునేలా చర్యలు చేపట్టాలన్నారు. ట్రాఫిక్ అంతరాయం లేకుండా పార్కింగ్ ఏర్పాట్లు చేసి వాహనాలను క్రమపద్ధతిలో పార్కింగ్ చేసేలా పబ్లిక్ అడ్రస్ సిస్టమ్ ద్వారా సూచనలు చేయాలని కోరారు.కళ్యాణానికి భజన బృందాలు , శ్రీవారి సేవకులను పెద్ద ఎత్తున ఆహ్వానించాలని ఆదేశించారు. జిల్లా, టీటీడీ అధికారుల కోసం ప్రత్యేకంగా జాయింట్ కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేయాలని చెప్పారు. కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు చేపట్టి సీసీ కెమెరాలతో నిరంతరం భ్రదతను పర్యవేక్షించాలని ఆదేశించారు.



వివిధ ప్రాంతాల నుంచి భక్తులు సులువుగా వచ్చేందుకు వీలుగా తగినన్ని ఆర్టీసీ బస్సులు నడిపేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. స్వామివారి కళ్యాణాన్ని నేరుగా చూడలేని లక్షలాది మంది భక్తుల సౌలభ్యం కొరకు శ్రీనివాస కళ్యాణాన్ని ఎస్వీబీసీ ద్వారా ప్రత్యక్ష ప్రసారం చేయాలని ఆదేశించారు. వేదిక పరిసరాలలో చెత్తను ఎప్పటికప్పుడు తొలగించి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచేందుకు చర్యలు తీసుకోవాలన్నారు .అత్యవసర సమయంలో తక్షణం స్పందించేలా విపత్తు నిర్వహణ బృందాలను సిద్ధంగా ఉంచుకోవాలని సూచించారు. భక్తులకు అవసరమైన వైద్య సదుపాయాలు , మందులు, సిబ్బంది, అంబులెన్సులు అందుబాటులో ఉంచాలన్నారు. భక్తులకు అన్నప్రసాదాలు, తాగునీరు, మజ్జిగ పంపిణీ చేసేందుకు అవసరమైన శ్రీవారి సేవకులను సిద్ధం చేసుకోవాలని చెప్పారు. సాయంత్రం 4 గంటలనుండి సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించడానికి తగు ఏర్పాట్లు చేయాల్సిందిగా హెచ్‌డీపీపీ కార్యదర్శిని ఆదేశించారు.

## సైబర్ నేరాల ముఠాకు చిక్కి లావోస్‌లో నరకం.. తెలివిగా తప్పించుకున్న నిజామాబాద్ యువకుడు

హైదరాబాద్: విదేశాల్లో ఉద్యోగాల పేరుతో మోసాలు జరుగుతున్నాయి. కొందరు ఏజెంట్లు యువకులను సైబర్ కేటుగాళ్లకు అప్పగిస్తున్నారు. తాజాగా.. నిజామాబాద్‌కు చెందిన రవి అనే ఓ యువకుడిని కూడా ఏజెంట్ మోసం లావోస్‌లోని సైబర్ కేటుగాళ్లకు అప్పగించారు. అయితే రవి చాలా తెలివిగా వ్యవహరించి.. వారి చెర నుంచి తప్పించుకొని స్వస్థలం చేరుకున్నాడు.విదేశాల్లో ఉద్యోగాలంటూ కొందరు ఏజెంట్లు మోసాలకు పాల్పడుతున్నారు. యువతను దేశం కాని దేశానికి తీసుకెళ్లి.. అక్కడ సైబర్ ముఠాలకు అప్పగిస్తున్నారు. కంబోడియా, మయన్మార్, లావోస్ లాంటి దేశాల్లో సైబర్ ముఠాలు అమాయకపు యువకులను బందీలుగా చేసుకొని వారితో సైబర్ నేరాలు చేయిస్తున్నాయి. నిజామాబాద్ జిల్లాకు చెందిన ఓ యువకుడు కూడా ఇలా మోసపోయి లావోస్‌లోని సైబర్ కేటుగాళ్ల ముఠాకు చిక్కగా.. చాలా తెలివిగా తప్పించుకొని స్వగ్రామం వచ్చాడు.వివరాల్లోకి వెళితే.. నిజామాబాద్ జిల్లా కమ్మర్‌పల్లె మండలం చౌట్‌పల్లి గ్రామానికి చెందిన రవి కెమిస్ట్రీలో పోస్ట్ గ్రాడ్యుయేషన్ చేశాడు. ఆ



తర్వాత విదేశాల్లో ఉద్యోగం కోసం ఓ ఏజెంట్‌ను సంప్రదించాడు. అయితే అతడు ఉద్యోగం పేరుతో రవిని మోసం చేసి సైబర్ ముఠాకు అప్పగించాడు. రవి వద్ద ఉన్న పాస్‌పోర్టును లాక్కున్న సైబర్ కేటుగాళ్ల.. మ్నెదట థాయిలాండ్ ఆ తర్వాత లావోస్‌కు తరలించారు. సైబర్ నేరాలు ఎలా చేయాలనే దానిపై అక్కడ రవితో పాటుగా మరికొందరికి శిక్షణ ఇప్పించారు. సరిగ్గా తిండి కూడా పెట్టకుండా ప్రతిరోజూ నరకం చూపిస్తూ.. వారితో సైబర్ నేరాలు చేయించేవారు. వారి చెర నుంచి తప్పించుకునేందుకు రవి సాహసమే చేశాడు.వారు బందీలుగా ఉన్న డార్మిటరీ నుంచి తప్పించుకొని రహస్యంగా చైనా పోలీసులను సంప్రదించాడు. వారు లావోస్‌లోని ఇండియన్ ఎంబసీని సంప్రదించమని సలహా ఇచ్చారు. దీంతో రవి తన పరిస్థితిని వివరిస్తూ వారికి ఈ మెయిల్ పంపాడు. సత్వరమే స్పందించిన ఇండియన్ ఎంబసీ అతడికి సహాయం చేసింది. ఇతడిని ఇండియాకు రప్పించేందుకు అవసరమైన పేపర్ వర్క్ పూర్తి చేసింది. ఇలా ఇండియన్ ఎంబసీ సహాయంతో మార్చి 1న అతను స్వగ్రామం తిరిగి వచ్చాడు.తనలా మరెవరూ ఏజెంట్ల బారిన పడకుండా సైబర్ క్రైం పోలీసులను ఆశ్రయించాడు. తనను మోసం చేసి లావోస్ పంపించిన ఏజెంట్ మిట్టపల్లి నర్సారెడ్డితో పాటు, ఆలకుంట సంపత్, దుండగుల చిరంజీవిలపై కేసు పెట్టగా.. వారిని అరెస్టు చేశారు. న్యాయస్థానం వారికి 14 రోజుల పాటు జ్యుడీషియల్ రిమాండ్ విధించింది. విదేశాల్లో ఉద్యోగాలకు ఆశపడి మోసపోవద్దని పోలీసులు సూచిస్తున్నారు. అన్ని విషయాలు క్షుణ్ణంగా ఆరా తీసుకున్న తర్వాతే నిర్ణయం తీసుకోవాలని.. డబ్బులకు ఆశపడి దేశం కాని దేశం వెళితే ఇబ్బందులు పడాల్సి ఉంటుందని హెచ్చరిస్తున్నారు.

# నమ్మి చేరదిస్తే.. నరకం చూపాడు.. అన్నం పెట్టిన ఇంటికే సున్నం పెట్టిన కేటుగాడు..!

హైదరాబాద్:అందివస్తున్న ఆధునిక సాంకేతిక పరిజ్ఞానంతో రోజుకొక కొత్త రూపంలో మోసాలు వెలుగు చూస్తున్నాయి. కొందరు కేటుగాళ్లు.. న్యూడ్ వీడియో కాల్స్ తో బ్లాక్ మెయిల్ చేస్తే.. మరికొందరు హనీట్రాప్ తో మోసాలకు పాల్పడుతున్నారు. నమ్మి చేరదీసిన వారినే.. ఊహించని రీతిలో మోసం చేస్తున్నారు. జల్సాలకు అలవాటు పడిన ఓ కేటుగాడు డబ్బుల కోసం హనీట్రాప్ తో రిటైర్డు ఉద్యోగిని బ్లాక్ మెయిల్ చేశాడు. చివరికి పోలీసుల చేతికి చిక్కి కటకటాలు లెక్కిస్తున్నాడు.నల్లగొండ జిల్లా అటవీ శాఖలో పని చేసిన 70 ఏళ్ల రిటైర్డ్ ఉద్యోగి మిర్యాలగూడలో నివాసం ఉంటున్నాడు. ఆయనకు ఉన్న ఏకైక కుమార్తె భర్తతో కలిసి విదేశాల్లో ఉంటోంది. ఈయన గతంలో త్రిపురారం మండలం అటవీ శాఖలో సెక్షన్ ఆఫీసర్‌గా పని చేశాడు. ఆ సమయంలో తిరుమలగిరి మండలం గట్టుమీది తండాకు చెందిన ఆంగోతు గణేష్ తో పరిచయమైంది. ఉద్యోగ విరమణ తర్వాత గణేష్‌ను



వ్యక్తిగత సహాయకుడిగా నియమించుకున్నాడు. రిటైర్డ్ ఉద్యోగికి సూర్యాపేటలో మరో ఇల్లు, ప్లాటు ఉండడంతో గణేష్ తో కలిసి అప్పుడప్పుడు సూర్యాపేటకు వెళ్లి వస్తుండేవాడు.జల్సాలకు అలవాటు పడ్డ ఆంగోత్ గణేశ్.. ట్రాన్స్ ఫార్మర్ వైర్లను దొంగతనాలు, వ్యవసాయం చేయగా వచ్చిన డబ్బులతో ఎంజాయ్ చేస్తున్నాడు. జల్సాలకు డబ్బులు సరిపోకపోవడంతో ఫారెస్ట్ రిటైర్డ్ ఉద్యోగిని బెదిరించి డబ్బులు వసూలు చేయాలని పథకం వేశాడు. ఇందుకు గణేశ్ మంచి టైమ్ కోసం వెయిట్ చేశాడు. ఈ క్రమంలోనే 2022 మార్చి 6వ తేదీన బాధితుడు, గణేష్ లు సూర్యాపేటకు వచ్చి మద్యం తాగారు. రిటైర్డ్ ఉద్యోగి మత్తులో ఉండగా రాత్రి సమయంలో రోడ్డుపైకి వెళ్లి ఓ మహిళకు డబ్బులు ఇప్పిస్తానని తీసుకొచ్చి ఆమెను బాధిత ఉద్యోగి ఒడిలో రకరకాలుగా అసభ్యకరంగా ఉంచి ఫొటోలు, వీడియోలు తీసుకున్నాడు. ఇక ఆతర్వాత అసలు సినిమా చూపించాడు.పరాయి మహిళతో ఉన్న వీడియోలు, ఫొటోలు కుటుంబ సభ్యులకు చూపిస్తానని సదరు ఉద్యోగిని గణేష్ పలుమార్లు బెదిరించాడు. బ్లాక్ మెయిల్ చేస్తూ డబ్బులు గుంజటం స్టార్ట్ చేశాడు. 2022 నుంచి 2024 వరకు పలు దఫాలుగా 19 ప్రామిసరీ నోట్లపై సంతకాలు చేయించుకున్నాడు. వాటిని బాధితుడి కుమార్తె, అల్లుడికి పంపి అసలు, వడ్డీ, హెూంలోన్ పేరిట మొత్తం రూ.46 లక్షలు వసూలు చేశాడు. విశ్రాంత ఉద్యోగిని బెదిరిస్తున్న విషయం తెలుసుకున్న గణేష్ భార్య తనకూ బంగారం ఇప్పించాలని కోరింది. దీంతో ఇలా వసూలు చేసిన డబ్బుతో తన భార్యకు కొంత బంగారం కొనుగోలు చేశాడు గణేష్.బ్లాక్ మెయిల్‌లో గణేశ్‌కు, అతడి భార్య, బావ మరిది శంకర్ కూడా సహకరించారు. రీసెంట్ గా మరో రూ.3లక్షలు కావాలని ఇద్దరూ కలిసి వేధించారు. ఇక తన వల్ల కాదని ఆ విశ్రాంత ఉద్యోగి ఇంట్లో జరిగిందంతా చెప్పాడు. దీంతో రిటైర్డ్ ఉద్యోగి కుటుంబ సభ్యులు మిర్యాలగూడ టూ టౌన్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. రంగంలోకి దిగిన పోలీసులు పారిపోతున్న వారిని అరెస్టు చేశారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. వారి వద్ద నుంచి రూ.14లక్షల విలువైన కారుతో పాటు ప్రామిసరీ నోట్లు, నాలుగున్నర తులాల బంగారం, సెల్ ఫోన్లు స్వాధీనం చేసుకున్నారు.

## రైలు ప్రమాదం జరిగితే ఏం చేయాలి.? ఎలాంటి చర్యలు తీసుకోవాలి..



హైదరాబాద్: రైలు పట్టాలు తప్పడం, రెండు రైళ్లు ఢీకొనడం లాంటి రైలు ప్రమాదాలు జరిగినప్పుడు ఎలా స్పందించాలి. ఎలాంటి రక్షణ చర్యలు చేపట్టాలి అనే దానిని ప్రజలకు వివరించేందుకు సికింద్రాబాద్ సౌత్ సెంట్రల్ రైల్వే అధికారులు మాక్ డ్రిల్ నిర్వహించారు. రైలు ప్రమాదం జరిగినప్పుడు ఏఏ డిపార్ట్మెంట్ లు అందుబాటులో ఉంటాయి. ఎవరు ఎలా స్పందిస్తారు అనే దానిని చేసి చూపించారు. రైలు ప్రమాదంలో చిక్కుకున్న ప్రయాణికులను ఏవిధంగా బయటకు తీయాలి అనే దానిని కళ్లకు కట్టినట్లు మాక్ డ్రిల్ చేసి చూపించిన రైల్వే అధికారులు. బొల్లారం రైల్వే స్టేషన్‌లో ఈ మాక్ డ్రిల్ నిర్వహించిన రైల్వే అధికారులు.మాక్ డ్రిల్‌లో 22 మంది ఎన్డీఆర్ఎఫ్ సిబ్బంది, 24 మంది స్కౌట్ అండ్ గైడ్స్ సిబ్బంది, 50 మంది ఫైర్ బ్రిగేడర్స్, మెడికల్, సిగ్నల్ అండ్ టెలి కమ్యూనికేషన్స్ సిబ్బంది, యూట్యూబ్ లైవ్ టెలికాస్ట్ సిబ్బంది, ఆర్పిఎఫ్ పోలీసులతో పాటు ఎస్డీఆర్ఎఫ్ సిబ్బంది మార్క్ డ్రిల్ పాల్గొని రైలు ప్రమాదం జరిగినప్పుడు ఏ విధంగా స్పందించాలో ప్రాక్టికల్‌గా చేసి చూపించారు. రైలు ప్రమాదం జరిగినప్పుడు రైలులో చిక్కుకుపోయిన ప్రయాణికులను బయటకు తీసుకురావడం కొరకు రైలు కిటికీలను కట్ చేయటం రైలు టాప్‌లో హెూల్ పెట్టి లోపలికి రైల్వే సిబ్బంది దిగి ప్రయాణికులను బయటకు తీసుకురావడం.. తీసుకొచ్చిన ప్రయాణికులను అంబులెన్స్‌లో ఆసుపత్రికి తరలించడం లాంటివి కళ్లకు కట్టినట్టు చూపించింది రైల్వే సిబ్బంది.రైలు ప్రమాదంలో మరణించిన లేదా గాయపడ్డ ప్రయాణికుల వివరాలు తెలుసుకోవడంతో పాటు వారి కుటుంబ సభ్యులకు సమాచారం అందించటం లాంటివి ఇలా చేయాలో చేసి చూపించారు. రైలు అగ్నిప్రమాదం జరిగినప్పుడు ఏ విధంగా మంటలు ఆర్పాలి ఏ విధంగా స్పందించాలనేది చూపించిన రైల్వే ఫైర్ అధికారులు.

## మాయ వలలో చిక్కుకున్న వందలాది మంది నిరుద్యోగులు.. బండి సంజయ్ జోక్యంతో విముక్తి

హైదరాబాద్: ఉపాధి ఎర వేసి లక్షల్లో డబ్బు వసూలు చేసి యువతను విదేశాలకు తరలించే దందా ఇంకా కొనసాగుతూనే ఉంది. ఇప్పటికే కంబోడియా దేశానికి వందలాది మంది భారతీయులు ఉపాధి పేరిట తీసుకెళ్లిన చైనాకు చెందిన ముఠాలు సైబర్ క్రైమ్స్‌కు పాల్పడుతున్నట్టుగా నిఘా వర్గాలు గుర్తించాయి. మయన్మార్ లో సైతం ఇదే విధానం కొనసాగుతున్నట్టుగా స్పష్టం అవుతోంది.ఈ క్రమంలోనే తెలంగాణాలోని కరీంనగర్ జిల్లా మానకొండూరు మండలం రంగపేటకు చెందిన కొక్కిరాల మధూకర్ రెడ్డి మయన్మార్ చేరిన తరువాత అక్కడ ఉన్న పరిస్థితులను గమనించి కుటుంబ సభ్యులకు సమాచారం చేరవేశాడు. దీంతో అతని తండ్రి లక్ష్మారెడ్డి కేంద్ర హెూం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్‌ను కలిసి తన గోడు వెల్లబోసుకున్నారు. మయన్మార్‌లోని మైవాడీ జిల్లాలో తిష్ట వేసిన చైనాకు చెందిన సైబర్ నేరాల ముఠాల చేతిలో దేశంలోని వివిధ రాష్ట్రాలకు చెందిన నిరుద్యోగులు చిక్కుకున్నారు. పెద్ద ఎత్తున భారతీయ యువకులు ఉన్నారన్న విషయాన్ని లక్ష్మారెడ్డి కేంద్ర మంత్రికి వివరించారు. దీంతో హెూంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ మయన్మార్ దేశంలో జరుగుతున్న వ్యవహారం గురించి, మానవ అక్రమ రవాణా జరుగుతోందన్న విషయాన్ని కేంద్ర ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లారు.ఈ మేరకు కేంద్ర ప్రభుత్వం అక్రమ నిర్బంధంలో ఉన్నవారికి విముక్తి కల్పించారు. బండి సంజయ్ చొరవ తీసుకుని రెండు విమానాల్లో 578 మంది బాధితులను క్షేమంగా స్వదేశానికి తరలించారు. భారతదేశం నుండి పలువురు ఉన్నతాధికారులు మయన్మార్ దౌత్య కార్యాలయంతో సంప్రదింపులు జరిపి ఒత్తిడి తీసుకరావడంతో మయన్మార్ ప్రభుత్వం భారత్‌కు చెందిన బాధితులను ఆర్మీ కంట్రోల్ లోకి తీసుకుని భారతదేశానికి అప్పగించింది.విదేశాల్లో ఉద్యోగాల పేరిట ఒక్కో నిరుద్యోగి వద్ద రూ. 3 లక్షలు వసూలు చేస్తున్నారు నకిలీ



ఏజెంట్లు. మయన్మార్ చేరుకున్న తరువాత వారిని 3 వేల డాటర్లకు ఒక్కరి చొప్పున చైనాకు చెందిన సైబర్ నేరాల జరిపించే గ్యాంగులకు విక్రయించారు. చైనా ముఠాల ద్వారా నిర్వహించే డాటా సెంటర్ల ద్వారా సైబర్ క్రైమ్స్‌కు పాల్పడాలంటూ వేధింపులకు గురి చేస్తున్నారు. సామాన్యుల అకౌంట్లకు సంబంధించిన వివరాలను సేకరించేందుకు ఆయా రాష్ట్రాలకు చెందిన వారికి తమ వద్ద బందీగా ఉన్న బాధితులచే ఫోన్లు చేయించే డబ్బులు బదిలీ చేసుకుంటున్నారు. అంతర్జాతీయ స్థాయిలో మోసాలకు పాల్పడేందుకు ఇప్పటికే కంబోడియా కేంద్రంగా భారీ దందా సాగుతోందని వెలుగులోకి రాగా తెలంగాణ, ఏపీ పోలీసు ఉన్నతాధికారులు వందలాది మంది యువకులను స్వస్థలాలకు రప్పించగలిగారు. అయితే సైబర్ ఫ్రాడ్ కంపెనీలు తాజాగా మయన్మార్ కేంద్రంగా ఉద్యోగాల ఎర వేసి మానవ అక్రమ రవాణాకు నడుం బిగించినట్టుగా తాజా ఘటనతో స్పష్టం అవుతోంది.సైబర్ నేరాలకు పాల్పడేందుకు మయన్మార్ కేంద్రంగా జరుగుతున్న తతంగంపై కరీంనగర్ జిల్లా మానకొండూరు పోలీసులు కేసు నమోదు చేశారు. ఏజెంట్ల అవతారం ఎత్తి ఇక్కడి యువతకు ఉపాధి కల్పిస్తామంటూ హ్యూమన్ ట్రాఫికింగ్ జరుపుతున్నారన్న విషయాన్ని గుర్తించారు. ఈ కేసులో అనుమానితులుగా హితేష్ అర్జన సోమయ, రాజశేఖర్ అలియాన్ రోమన్ లపై కేసు నమోదు చేశారు. వీరిద్దరూ కూడా మయన్మార్ లోనే ఉన్నారని భావించిన కరీంనగర్ కమిషనరేట్ పోలీసులు లుక్ ఔట్ సర్క్యూలర్ జారీ చేసినట్టుగా తెలుస్తోంది. మయన్మార్ నుండి స్వదేశానికి తిరిగి వచ్చిన బాధితుల నుండి ఇంటలిజెన్స్ బ్యూరో , సెంట్రల్ బ్యూరో ఇన్వెస్టిగేషన్ విభాగాల అధికారులు వాంగ్మూలాలు తీసుకుంటున్నారు.

## శ్రీశైలంలో శాస్త్రోక్తంగా కామదహనం నిర్వహణ.. దీని వెనుక ఆంతర్యం ఏంటంటే..?



అమరావతి : నంద్యాల జిల్లా శ్రీశైలం మహాక్షేత్రంలో ఫాల్గుణ శుద్ధ చతుర్ధశిని పురస్కరించుకుని కామదహన కార్యక్రమాన్ని శాస్త్రోక్తకంగా నిర్వహిస్తారు. ఈ క్రమంలోనే.. శ్రీగిరులపై కామదహనం వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ అర్చకులు, వేదపండితులు, దేవస్థానం అధికారులు పాల్గొన్నారు. ముందుగా.. స్వామి, అమ్మవార్లకు ప్రత్యేక పూజలు నిర్వహించి.. ఆ తర్వాత ఉత్సవ మూర్తులకు ఆలయ ప్రాంగణంలోని మనోహరగుండం దగ్గర విశేష పూజలు చేశారు. కర్పూర హారతులు ఇచ్చి.. ఉత్సవ మూర్తులను పల్లకీలో ఊరేగిస్తూ గంగాధర మండపం వరకు తీసుకెళ్లారు. ఈ క్రమంలోనేశ% శ్రీశైలం ఆలయం ఎదురుగా గల గంగాధర మండపం దగ్గర శాస్త్రోక్తకంగా గడ్డితో చేసిన మన్మథ రూపాన్ని దహనం చేశారు. ఈ వేడుకలకు వివిధ ప్రాంతాల నుంచి భక్తులతోపాటు స్థానికులు భారీగా తరలివచ్చారు. కామదహనాన్ని కనులారా వీక్షించారు.గడ్డితో తయారు చేసిన మన్మథ రూపాన్ని దహించే ఘట్టాన్ని తిలకించిన భక్తులు.. ఆ తర్వాత స్వామి అమ్మవార్లను దర్శించుకున్నారు. కామదహనం కార్యక్రమం తర్వాత భక్తులకు ప్రసాదం పంపిణీ చేశారు ఆలయ అధికారులు. ఇక.. ఫాల్గుణ మాసంలో శుద్ధ చతుర్ధశి రోజున జరిగే కామదహన కార్యక్రమంలో పాల్గొనడం వల్ల శివకటాక్షం లభిస్తుందన్నారు శ్రీశైలం ఆలయ ఈవో శ్రీనివాసరావు. మన్మధుడు శివుడి తపస్సును భగ్నం చేయగా.. ఆగ్రహించిన పరమేశ్వరుడు.. ఫాల్గుణ చతుర్ధశి రోజునే మన్మధుడిని దహించినట్లు పురాణాలు చెబుతున్నాయని వేదపండితులు తెలిపారు. ఈ కారణంగానే కామదహన కార్యక్రమాన్ని శ్రీశైలం దేవస్థానం సాంప్రదాయంగా నిర్వహిస్తోందని చెప్పారు.

## నియోజకవర్గాల పునర్విభజన ఖాయమేనా? విపక్షాల అభ్యంతరం అందుకేనా?

అమరావతి :వచ్చే ఏడాది దేశంలో నియోజకవర్గాల పునర్విభజన ఖాయమేనా? అదే జరిగితే.. జనాభా ప్రాతిపదికనా? పాత లెక్కల ప్రకారమా? కేంద్రం తమ అభ్యంతరాలను పట్టించుకోకుండా ముందుకెళ్తే పోరుబాట తప్పదని హెచ్చరిస్తున్నాయి దక్షిణాది రాష్ట్రాలు. అంతేకాదూ.. దండయాత్రకు వ్యూహాత్మకంగా పావులు కదుపుతున్నాయి.దేశంలో నియోజకవర్గాల పునర్విభజనకు కేంద్ర ప్రభుత్వం ప్రయత్నాలు చేస్తోంది. అయితే జనాభా ప్రాతిపదికన నియోజకవర్గాల పునర్విభజన చేస్తే దక్షిణాది రాష్ట్రాలకు అన్యాయం జరుగుతుందనే వాదన బలంగా వినిపిస్తోంది. ఇప్పటికే తమకు తగిన నిధులు కేటాయించడం లేదని కేంద్రంపై దక్షిణాది రాష్ట్రాలు గుర్రుగా ఉన్నాయి. ఈ క్రమంలో డీలిమిటేషన్ ప్రయత్నాలతో మరింత ఆగ్రహంతో రగిలిపోతున్నాయి. డీలిమిటేషన్‌పై త్వరలో అఖిలపక్ష సమావేశం నిర్వహించాలని డిసైడైంది తెలంగాణ ప్రభుత్వం. ఇందులో భాగంగా అన్ని పార్టీలు హాజరుకావాలంటూ బహిరంగ లేఖ రాశారు డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క. డీలిమిటేషన్‌తో రాష్ట్రానికి జరిగే అన్యాయంపై అన్ని పార్టీలతో చర్చించి.. సమావేశం వేదికగా ఓ తీర్మానం చేసి కేంద్రానికి పంపించాలని భావిస్తోంది రేవంత్ సర్కార్.డీలిమిటేషన్‌తో తక్కువ జనాభా కలిగిన దక్షిణాది రాష్ట్రాలు నష్టపోతాయని.. తెలంగాణతో పాటు తమిళనాడు, కర్ణాటక రాష్ట్రాలు



వ్యతిరేకిస్తున్నాయి. ఒకవేళ కొనసాగించాలనుకుంటే 1971 జనాభా ప్రాతిపదికన తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నాయి. ఈ క్రమంలో పునర్విభజన ప్రక్రియలో దక్షిణాది రాష్ట్రాలు నష్టపోవన్న కేంద్ర హెూంమంత్రి అమిత్ షా వ్యాఖ్యలపై కర్ణాటక సీఎం సిద్దరామయ్య మండిపడ్డారు. గందరగోళం సృష్టించే ప్రయత్నాలు మానుకోవాలని సూచించారు. రాష్ట్రాల అభ్యంతరా లను పరిగణనలోకి తీసుకోకుండా ముందుకెళ్తే పోరుబాట తప్పదని హెచ్చరించారు.డీలిమిటేషన్‌పై అందరి కంటే ముందుగా ఆందోళన వ్యక్తం చేశారు తమిళనాడు ముఖ్యమంత్రి ఎంకే స్టాలిన్. దక్షిణాది రాష్ట్రాలను ఏకం చేసే పనిలో పడ్డారు. సీఎంలతోపాటు పార్టీ అధినేతలకు మార్చి 22న సమావేశం అవుదాం రమ్మంటూ ఆహ్వానం పంపారు. ఏపీ సీఎం చంద్రబాబు, టీడీపీ అధ్యక్షులు పల్లా శ్రీనివాస్, వైసీపీ చీఫ్ జగన్‌కు స్టాలిన్ లేఖ రాశారు. తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి, బీఆర్ఎస్ అధ్యక్షులు కేసీఆర్, ఒడిశా మాజీ సీఎంలను భేటీకి ఆహ్వానించారు. ఉత్తరాదిలో బీజేపీ వ్యతిరేక పార్టీలకు లేఖలు రాశారు స్టాలిన్. డీలిమిటేషన్ తీరుకి వ్యతిరేకంగా జేఏసీ ఏర్పాటు చేద్దామని లేఖలో పేర్కొన్నారు.దక్షిణాది రాష్ట్రాల ముఖ్యమంత్రులు డీలిమిటేషన్‌పై ఆందోళన వ్యక్తం చేస్తుంటే.. ఏపీ సీఎం చంద్రబాబు అందుకు భిన్నంగా స్పందించారు. పునర్విభజన ప్రక్రియ పూర్తయితే దాదాపు 75మంది మహిళలు అసెంబ్లీకి వస్తారని ఆశాభావం వ్యక్తం చేశారు. మరోవైపు పునర్విభజన ప్రక్రియ ప్రణాళికాబద్ధంగా కొనసాగుతుందని భరోసా ఇస్తున్నారు కేంద్ర రక్షణశాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్. ఎవరికి ఎలాంటి అభ్యంతరా లున్నా లేవనెత్తే స్వేచ్ఛ ఉంటుందన్నారు. సంబంధిత అంశాలపై అధికారులు చర్చలు జరుపుతారని, నిర్ణయం న్యాయంగా ఉంటుందన్నారు. శాసనసభ అయినా లోక్‌సభ అయినా ప్రతి రాష్ట్రం లోనూ నియోజకవర్గాల పునర్విభజన తర్వాత సహజంగా సీట్ల సంఖ్య పెరుగుతుందని రాజ్‌నాథ్ సింగ్ అన్నారు.డీలిమిటేషన్‌తో నష్టపోతామని దక్షిణాది రాష్ట్రాలు.. అలాంటి ఆందోళన అక్కర్లేదని కేంద్రం వాదిస్తోంది. అయితే సౌత్ స్టేట్స్ అనుమానాలను మోదీ ప్రభుత్వం నివృత్తి చేస్తూ ఎలా ముందుకెళుతుందన్నది ఆసక్తికరంగా మారింది.

# Posani Krishna Murali's Emotional Plea Sparks Debate on Free Speech and Legal Consequences



Posani Krishna Murali, a well-known figure for his outspoken comments against Pawan Kalyan's family and Chandrababu during the Jagan regime, finds himself in a difficult situation. He is currently undergoing judicial remand, being transferred from one district jail to another due to multiple legal actions against him. His situation reached a critical point when his bail petition was heard at a Guntur jail. During this session, an emotional episode unfolded as Posani broke down in front of the judge of the Guntur district court, pleading for leniency.In a heartfelt appeal to the court, Posani expressed his distress over the treatment he was receiving, suggesting that while punishment for a crime was acceptable, the torment he was enduring was unwarranted. His plea was poignant, highlighting his fragile health condition, including undergoing two major surgeries and having a stent in his heart. The severity of his situation led him to mention suicide as a potential outcome if bail was not granted within two days. This dramatic declaration underscored the desperation and seriousness of his current predicament.The court concluded the hearing and decided to reserve its judgment, leaving Posani's fate uncertain. However, his emotional statement and the threat of taking his life if denied bail were telling. They highlighted the gravity of his situation and his willingness to go to great lengths to seek relief. This incident has sparked a conversation among observers, with many reflecting on the circumstances that led to his current state. Critics argue that Posani's previous actions, including his harsh criticisms of Pawan Kalyan's family and Chandrababu, have contributed to his downfall. This viewpoint suggests that his current predicament could have been avoided had he exercised more caution in his public statements.Many are now debating the consequences of Posani's outspoken nature, suggesting that his predicament serves as a cautionary tale for public figures. The discussion centers on the idea that while free speech is a valued principle, there are boundaries that should not be crossed to maintain respect and avoid legal troubles. This perspective posits that Posani's situation is a direct result of his failure to adhere to these unspoken rules of public discourse.To conclude, Posani Krishna Murali's emotional plea and subsequent judicial proceedings have ignited a debate on the balance between free expression and the repercussions of overstepping boundaries. As the legal system deliberates on his fate, the broader implications of his case serve as a reminder of the careful navigation required in public speech.

# Indian Nationals Kidnapped on Dangerous 'Dunki Route' to the US



Despite advisories from the Indian government against illegal travel, individuals to risk the perilous journey to the United States via the notorious "Dunki Route." This dangerous endeavor has recently resulted in the kidnapping of two Indian nationals in Guatemala, with the abductors demanding a ransom of $20,000 for their release. The quest for a better life in America, fraught with such risks, underscores the desperation and lengths to which some are willing to go.One of the victims, Yuvaraj Singh from Haryana, was taken hostage under harrowing circumstances. His father, Kuldeep Singh, narrated the ordeal, detailing how his son was misled by an agent with promises of legal passage to the US for a hefty sum of Rs. 41 lakh. After an initial payment of Rs. 2 lakh, followed by an additional Rs. 14 lakh during the course of the journey, communication with Yuvaraj ceased. The distressing silence was broken only by a video from the kidnappers, showcasing the brutal treatment of Yuvaraj, including threats at gunpoint, compelling the family into a state of despair and urgency for his release.In a similar vein, another family from the Hoshiarpur district in Punjab finds themselves in distress, as their relative has also been kidnapped while attempting to migrate to the US via the same hazardous route. The demand for their loved one's release mirrors that of Yuvaraj's, with kidnappers asking for $20,000. The anguish of these families has prompted them to lodge a formal complaint against the travel agents involved, leading to the initiation of an FIR by local police authorities. These families are now reaching out to the Indian government, seeking assistance in securing the safe return of their kin.The incidents underscore the harsh stance of the US on illegal immigration, a policy that has been rigorously enforced under the administration of President Donald Trump. His tenure has seen an intensified effort to identify and deport those residing in the US without legal status, including numerous Indians who were recently repatriated via military aircraft. This crackdown serves as a stark reminder of the risks and consequences of illegal migration, highlighting the perilous journeys undertaken by those in pursuit of the American dream.In conclusion, the plight of these Indian nationals, ensnared in a web of deceit and danger, sheds light on the grave risks associated with illegal migration. It emphasizes the urgent need for awareness and caution among those contemplating such perilous journeys, while also calling for concerted efforts by authorities to address and mitigate these risks.

# 25 Crore Tanishq Heist in Bihar Highlights Deteriorating Law and Order

A recent heist at a Tanishq jewelry store in Arrah, Bihar, where culprits made off with valuables worth approximately ?25 crore, has put the spotlight back on the state's deteriorating law and order situation. The audacious robbery, occurring close to a local police station, unfolded during daylight, with the robbers brandishing weapons at staff and executing their plan without any apparent resistance. Despite the proximity to law enforcement, the police were reportedly slow to react, only arriving on the scene after the perpetrators had vanished. This incident not only underscores the brazenness with which criminals operate but also raises serious questions about the efficacy of the police response in such critical situations.The robbery near a police facility yet the delayed response from law enforcement highlights a troubling trend of rising crime rates across Bihar. From daylight murders to kidnappings and extortion, the state is grappling with a surge in criminal activities. Business proprietors are particularly vulnerable, often finding themselves coerced into paying protection money to ensure their safety. The apparent ineffectiveness of the police in preempting or swiftly responding to such crimes has left the public questioning the state's commitment to their safety.

# Hardik Pandya Breaks Instagram Record with 1 Million Likes in 6 Minutes



Following India's victory in the Champions Trophy, Hardik Pandya, the team's all-rounder, achieved a remarkable social media feat that surpassed the previous record set by Virat Kohli. By reenacting his memorable pose from the T20 World Cup 2024 in Dubai, complete with Khaby Lame's famous hand gesture, Pandya's photo swiftly garnered widespread attention online. This particular post shattered the record for the quickest time an Indian's Instagram photo reached 1 million likes, accomplishing this in a mere six minutes.Virat Kohli, a prominent figure in Indian cricket, previously held the record with a post that celebrated India's T20 World Cup victory. Kohli's post took seven minutes to hit the 1 million likes milestone on Instagram. However, Pandya's recent social media activity not only broke this record but also showcased the immense popularity and engagement he enjoys among fans, further cementing his status as a social media influencer in the cricketing world.Pandya's significant contribution to India's Champions Trophy win was a key factor in his rising popularity. His performance on the field, combined with his engaging social media presence, has made him a favorite among cricket enthusiasts, contributing to the viral success of his posts. This blend of on-field success and off-field charisma has allowed Pandya to make a noteworthy mark both as an athlete and a social media personality.To conclude, Hardik Pandya's record-breaking Instagram achievement, spurred by India's Champions Trophy success and his iconic pose, highlights the growing influence of cricketers in the digital realm. His ability to break Virat Kohli's previous record in such a short span underscores the dynamic relationship between sports achievements and social media engagement, where moments of triumph on the field translate into milestones in the digital world.

# ICE Detains Over 32,000 Undocumented Immigrants in Trump's First 50 Days




Since President Donald Trump's inauguration on January 20, the U.S. Immigration and Customs Enforcement (ICE) has detained over 32,000 undocumented immigrants, as stated by the Department of Homeland Security (DHS). This number encompasses arrests from ICE's widespread operations, the Criminal Alien Program, and collaborations through the 287(g) agreement, as a high-ranking ICE representative disclosed. During the initial 50 days of Trump's tenure, the agency rounded up more than 14,000 individuals with criminal convictions, nearly 9,800 facing criminal charges, 1,155 suspected gang affiliates, and 44 international fugitives. Yet, an ICE official during a press briefing on Wednesday referred to an additional 8,718 detainees as "immigration violators."Despite inquiries regarding the specifics of detention space and deportation numbers, ICE officials refrained from offering new data. They did, however, admit to releasing some detainees because of court orders, health issues, or for reasons of compassion. It was also mentioned that ICE's detention facilities are currently operating at full capacity, housing around 47,000 individuals. In an effort to accommodate more detainees, ICE is seeking cooperation with the U.S. Marshals Service and the Federal Bureau of Prisons. The agency is also appealing to Congress for extra funds to support its expanding operational needs.

# Keerthana Kunnath's Photography Celebrates Kerala's Female Bodybuilders



....In Kerala, photographer Keerthana Kunnath is shining a spotlight on female bodybuilders who are challenging societal norms through her lens. Her photo series, "Not What You Saw," captures the essence of these athletes, showcasing them against Kerala's stunning natural backdrops. The subjects, clad in attire that combines elements of femininity and strength, are making a bold statement in a state where their sport is often seen as taboo. Kunnath's work celebrates their dedication and the silent rebellion against the conventional expectations of femininity in Kerala.Kunnath's journey into the world of female bodybuilding photography was sparked by a chance encounter with a bodybuilder's Instagram profile. This discovery led her to delve deeper into a sport where women are defying societal and familial expectations by pursuing their passion. The athletes she photographs, though not personally acquainted, share a bond through their commitment to bodybuilding, a community strengthened by social media and competitions. These women, by embracing their muscularity and the discipline of the sport, are not only reshaping their bodies but also challenging entrenched norms about female appearance and strength.Female bodybuilding in India is gradually gaining recognition at a professional level, with the International Fitness and Bodybuilding Federation (IFBB) starting to acknowledge the contributions and achievements of women in the sport. A significant milestone was reached in 2016 when Deepika Chowdhury, transitioning from her career as a molecular biologist, became the first Indian woman to obtain professional status in bodybuilding. This marks a notable advancement for female bodybuilders in a country where their participation in the sport has historically been limited.Initially, Kunnath set out to document Kalaripayattu, a traditional martial art of Kerala known for its gender-neutral approach. However, her focus shifted towards the emerging trend of women participating in bodybuilding. Through her lens, Kunnath captures these women in powerful poses against the dramatic landscapes of Kerala - from the frothy shores to the rugged terrains and the serene palm groves. By donning unconventional attire for their photo shoots, these athletes signify a blend of strength and femininity, challenging the traditional perceptions of women's roles and appearances in Indian society.Kerala's scenic beauty serves as a dramatic backdrop for these portraits, highlighting the contrast between the state's serene environment and the intense determination of the female bodybuilders. The juxtaposition of soft landscapes with the hard lines of muscular physiques presents a visual challenge to the traditional norms of femininity in Kerala. Through her photography, Kunnath not only showcases the physical strength of these women but also their courage to pursue a path less traveled, despite societal resistance.The evolution of female bodybuilding in India, exemplified by the achievements of athletes like Deepika Chowdhury, signifies a slow but impactful change in societal attitudes towards women in sports. Kunnath's photography plays a crucial role in this transformation by bringing visibility to these women and their dedication to bodybuilding. Her work encourages a reevaluation of conventional standards of beauty and strength, inviting viewers to appreciate the beauty in muscularity and the power of female bodybuilders in Kerala.In conclusion, Keerthana Kunnath's photography casts a light on the often-overlooked community of female bodybuilders in Kerala, India. By capturing their strength and defiance against societal expectations, she not only celebrates their achievements but also contributes to the broader discourse on gender norms and body image. Her work stands as a testament to the changing perceptions of femininity and strength, marking a new chapter for women in sports across India.

# 19-Year-Old Mahmood Akram Masters 46 Languages, Sets Global Records



At just 19 years old, Mahmood Akram from Chennai has captured the attention of people globally by becoming fluent in 46 languages and mastering the ability to read, write, and type in an astonishing 400 languages. This remarkable achievement has seen him break several records, showcasing a prodigious linguistic talent that began to develop from a tender age. Inspired by his father, who is also a linguist, Akram's journey into the world of languages started early, laying the foundation for what would become an extraordinary path in linguistics.Akram's exceptional ability to learn quickly was evident from the outset. He managed to grasp the English alphabet in merely six days and mastered the Tamil script within three weeks, an early indication of his remarkable skills. By the age of 12, Akram had not only embraced his passion for languages but also set a world record, further solidifying his place as a linguistic prodigy. His unique capability to learn and teach languages with remarkable ease has drawn admiration from experts across the globe.Today, Akram's pursuits extend beyond just learning languages; he is actively involved in educating others. His international travels have taken him to countries such as Myanmar and Cambodia, where he conducts language workshops aimed at inspiring students. Through these workshops, Akram shares his knowledge and passion, encouraging others to explore the rich world of languages. His efforts demonstrate not just his dedication to linguistics but also a desire to foster a love for languages in others.Currently, Akram is furthering his education by pursuing studies in English Literature and Animation. This decision reflects his continuous drive to refine his skills and expand his knowledge. Despite his numerous achievements in the linguistic field, Akram remains committed to learning and growing, a testament to his belief in the never-ending journey of education.His story is not just one of personal achievement but also highlights the significant role that passion, perseverance, and family support play in reaching one's goals. From a young age, Akram was encouraged by his family to pursue his interests, proving that with the right support and dedication, achieving greatness is within reach. Akram's journey from a curious child to a world-renowned linguist serves as an inspiration to many, illustrating the power of dedication and the impact of nurturing one's talents and passions.

# Dhoni and Gambhir Reunite at Rishab Pant's Sister's Wedding



The joyous occasion of Rishab Pant's sister's wedding in Mussoorie brought together two icons of Indian cricket, MS Dhoni and Gautam Gambhir. Their attendance, marked by a captivating group photograph with the bride and groom, has sparked widespread interest on various social media platforms. Clad in casual black T-shirts, both Dhoni and Gambhir, who have been central figures in some of the most memorable moments in Indian cricket history, appeared in high spirits. This reunion is particularly noteworthy given their pivotal roles in clinching the 2011 ODI World Cup Final for India with their exceptional performances against Sri Lanka at Mumbai's Wankhede Stadium.Dhoni and Gambhir, despite their significant contributions to Indian cricket, have navigated a complicated relationship over the years. The root of their estrangement stems from the aftermath of the 2011 World Cup victory, where Dhoni's match-winning six became an iconic moment, overshadowing Gambhir's substantial contributions in the final match. Gambhir has not shied away from voicing his discontent with the disproportionate acclaim received by Dhoni, often leading to discontent among Dhoni's extensive fanbase. In a tweet that intensified the rivalry, Gambhir urged people to move past their fixation with Dhoni's six, a statement that fueled further discord between the two camps.Over time, interactions between Dhoni and Gambhir have been scarce, making their recent appearance together all the more significant. This photograph not only serves as a reminder of their shared history and achievements on the cricket field but also hints at a possible thawing of tensions. As fans of the sport celebrate this rare moment of camaraderie, it raises hopes for more such public engagements in the future, potentially easing the long-standing friction between their supporters.The complex dynamics between these two cricketing greats have often overshadowed their on-field heroics. Gambhir's candid remarks have made him a divisive figure among fans, especially those ardently supporting Dhoni. Yet, this reunion at a familial celebration points to a softer side of their relationship, away from the competitive pressures and public scrutiny that have marked their interactions in the past.As this photograph circulates across social media, it not only reignites discussions about their legendary cricket careers but also about their personal equation. The image symbolizes a moment of unity that transcends their past disagreements, offering a glimpse of mutual respect and perhaps, reconciliation. This unexpected gathering may very well lay the groundwork for diminishing the fan wars that have lingered for years, fostering a more harmonious environment amongst the cricketing community.In conclusion, the presence of MS Dhoni and Gautam Gambhir at Rishab Pant's sister's wedding has been a source of much excitement for cricket enthusiasts. Their shared smiles in a single frame serve as a powerful reminder of their contributions to Indian cricket, despite the complexities of their relationship. As this photograph makes its rounds, it's a hopeful sign that past conflicts can give way to moments of unity, offering a lesson in sportsmanship and respect.

# Trump's Sock Comment Lightens White House Meeting Amid Inflation Talks



In a recent at the White House, President Trump's attention veered unexpectedly from discussions on inflation to the attire of Vice President JD Vance, specifically his socks. This incident occurred during a meeting with Irish Prime Minister Michael Martin, who was there for the St. Patrick's Day celebrations. Amidst a conversation that began with economic concerns, Trump's focus shifted to Vance's socks, adorned with shamrock leaves, prompting laughter from those in attendance.Trump's remark, "I like these socks. What are those socks?" not only lightened the mood but also highlighted his penchant for noticing details beyond the political discourse. His comment, "I'm trying to focus, Vance's socks are distracting me," underscored a moment of levity in an otherwise formal setting. This interaction between Trump and Vance showcases the President's unpredictable nature, even when discussing serious topics such as inflation.The choice of socks worn by Vance, which caught the President's eye, has a backstory connected to online discussions about Vance's unique fashion sense. Social media users have previously commented on Vance's preference for short trousers reminiscent of 18th-century English attire, complete with stockings. Critics suggested that Vance should consider a more contemporary style, with recommendations for longer trousers and socks that cover the ankles.This focus on Vance's attire by the President has shifted public attention momentarily from pressing national concerns. The United States faces the threat of inflation, potentially exacerbated by trade conflicts with major partners like Canada, Mexico, and China. With experts warning of an economic downturn, the brief diversion to discuss Vance's socks seems a light-hearted interlude in the face of serious economic forecasts.Despite the humorous detour to discuss fashion, the underlying concern remains the economic challenges facing the country. The discussion on inflation, interrupted by the exchange over Vance's socks, was not revisited, leaving some to ponder the implications of the current administration's policies on the nation's financial health. As the U.S. navigates these issues, moments like these serve as a reminder of the personal dynamics that play out within the highest levels of government.










## అజింక్య రహానేను కెప్టెన్‌గా చేయడం వల్ల కోల్‌కతాకు భారీ నష్టం?



ఐపీఎల్ 18వ సీజన్ మార్చి 22 నుంచి ప్రారంభం కానుంది. తొలి మ్యాచ్ కోల్‌కతాలోని ఈడెన్ గార్డెన్స్ స్టేడియంలో డిఫెండింగ్ ఛాంపియన్స్ కోల్‌కతా నైట్ రైడర్స్, రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు మధ్య జరగనుంది. శ్రేయస్ అయ్యర్ కెప్టెన్సీలో కోల్‌కతా నైట్ రైడర్స్ గత సీజన్‌లో మూడో టైటిల్‌ను గెలుచుకుంది. అయితే ఐపీఎల్ 2025 మెగా వేలానికి ముందు ఆ ఫ్రాంఛైజీ తమ కెప్టెన్‌ను నిలుపుకోలేదు.వేలం సమయంలో కోల్‌కతా శ్రేయస్ అయ్యర్ కోసం రైట్ టు మ్యాచ్ కార్డును ఉపయోగించలేదు. ఈ కారణంగా శ్రేయస్ ను పంజాబ్ కింగ్స్ కొనుగోలు చేసింది. ఇప్పుడు ఐపీఎల్ 2025లో కోల్‌కతా నైట్ రైడర్స్ జట్టుకు ఎవరు కెప్టెన్ అవుతారనే ప్రశ్న తలెత్తుతోంది. ఫ్రాంఛైజీ భారత అనుభవజ్ఞుడైన క్రికెటర్ అజింక్య రహానేను కెప్టెన్ గా నియమించింది. రహానేను వేలంలో కేకేఆర్ రూ.1.50కోట్లకు కొనుగోలు చేసింది. రహానే ఐపీఎల్ లో చాలా అనుభవం ఉన్న ఆటగాడు. రహానే గతంలో రాజస్థాన్ రాయల్స్‌కు కూడా కెప్టెన్‌గా చేయడం కోల్‌కతాకు భారీ నష్టం కలిగే అవకాశం ఉంది. అది ఎలాగో తెలుసుకోండి.

**రహానేను కెప్టెన్ గా చేయడం కోల్‌కతాకు భారీ నష్టం?**

ప్రస్తుతం రహానే వయస్సు 36 సంవత్సరాలు కాబట్టి అజింక్య రహానేను కెప్టెన్ గా చేయడం కోల్‌కతాకు నష్టం కలిగే అవకాశం ఉంటుంది. రహానే యువ కెప్టెన్ కాదు. రహానే మరికొన్ని సంవత్సరాలు యాక్షన్ లో కనిపిస్తాడు. ఫ్రాంఛైజీ ఒక యువ ఆటగాడికి కెప్టెన్సీని అప్పగించి, అతని చుట్టూ జట్టును నిర్మించి ఉండాలి. ఆ యువ కెప్టెన్ జట్టుకు ఎక్కువ కాలం కెప్టెన్ గా ఉండడంతో పాటు ప్రయోజనం కూడా ఉంటుంది. ఇప్పుడు కోల్‌కతా నైట్ రైడర్స్ రెండు మూడు సంవత్సరాలలోపు తమ కెప్టెన్ ను మార్చాల్సి రావచ్చు. రెండోది అజింక్య రహానే బ్యాటింగ్ తో రాణించకపోతే, విఫలమైతే రహానేను ఫ్రాంఛైజీ నుంచి తొలగించాలని చూడవచ్చు. మరోవైపు రహానేను తొలగిస్తే టోర్నమెంట్ మధ్య కేకేఆర్ తన కెప్టెన్ ను మార్చవలసి ఉంటుంది. ఇది జట్టుపై ప్రభావం చూపుతుంది. ఇది జట్టుకు మంచిది కాకపోవచ్చు.మూడోది ఐపీఎల్ లో కెప్టెన్ గా అజింక్య రహానే రికార్డు కూడా అంత ప్రత్యేకంగా ఏమీ లేదు. ఐపీఎల్ లో మొత్తం 25 మ్యాచ్‌లకు రహానే రాజస్థాన్ రాయల్స్, రైజింగ్ పుణె సూపర్ జెయింట్స్ కు నాయకత్వం వహించాడు. వాటిలో అతని జట్లు 9 మ్యాచ్ లలో మాత్రమే గెలిచాయి. 16 మ్యాచ్ లలో పరాజయం పాలయ్యాయి.

**అజింక్య రహానే ఐపీఎల్ కెరీర్**

అజింక్య రహానే 2008 నుంచి ఐపీఎల్ ఆడుతున్నాడు. అప్పటి నుంచి రహానే ఐపీఎల్ లో మొత్తం 185 మ్యాచ్ లు ఆడాడు. అజింక్య రహానే 123 స్ట్రైక్ రేట్ తో 4642 పరుగులు చేశాడు. ఈ కాలంలో అజింక్య రహానే 2 సెంచరీలు, 30 అర్ధ సెంచరీలు కూడా చేశాడు.

## కోహ్లీ వల్లే 14 ఏళ్ల బాలిక చనిపోయిందా!? - నిజం బయటపెట్టిన తండ్రి




లీసెంట్ గా ముగిసిన ఛాంపియన్ ట్రోఫీ ఫైనల్ మ్యాచ్ లో విరాట్ కోహ్లీ ఒక పరుగుకే ఔటై నిరాశపరిచిన సంగతి తెలిసిందే. అయితే విరాట్ ఔట్ అవ్వగానే 14 ఏళ్ల బాలిక గుండెపోటుకు గురై.. కొద్దిసేపటికే ప్రాణాలను విడిచిందని వార్తలు గుప్పుమన్నాయి. తాజాగా ఈ విషయమై చనిపోయిన ఆ బాలిక తండ్రి అజయ్ పాండే ఛాంపియన్స్ ట్రోఫీ 2025లో గెలిచి విశ్వవిజేతగా నిలిచింది భారత జట్టు. దీంతో దేశవ్యాప్తంగా క్రికెట్ అభిమానులంతా సంబరాలు చేసుకున్నారు. కానీ ఆ రోజు ఉత్తర ప్రదేశ్ కు చెందిన ఓ కుటుంబం లో మాత్రం విషాదం నెలకొంది. 8వ తరగతి చదువుతోన్న 14 ఏళ్ల ప్రియాంశి.. తన కుటుంబంతో కలిసి మ్యాచ్ చూస్తూ గుండెపోటుకు గురై మరణించింది. న్యూజిలాండ్ ఇన్నింగ్స్ ఆడేటప్పుడు ఆటను ఆస్వాదించిన ఆ బాలిక, ఇండియా బ్యాటింగ్ చేస్తోన్నసమయంలో సడెన్ గా హార్ట్ ఎటాక్ తో కన్నుమూసింది. దీంతో వెంటనే కోహ్లీ సింగిల్ స్కోరుకే ఔట్ అవ్వగానే ప్రియాంశి చనిపోయిందని ప్రచారం సాగింది. అయితే ఆ వార్తల్లో నిజం లేదని బాలిక తండ్రి స్పష్టతనిచ్చారు. పాప అంత్యక్రియలు పూర్తయ్యాక ఆయన ఈ విషయాన్ని వెల్లడించారు..“నేను ఇంటి బయట ఉన్నప్పుడు ఈ ఘటన చోటు చేసుకుంది. న్యూజిలాండ్ ఇన్నింగ్స్ అయిపోగానే మార్కెట్ కు వెళ్లాను. అప్పుడు ప్రియాంశి ఉన్నట్టుండి కుప్పకూలిందని ఫోన్ వచ్చింది. దీంతో పరుగెత్తుకుంటూ ఇంటికి వెళ్లి, తనను తీసుకొని హాస్పిటల్ కు వెళ్లాను. తర్వాత నా కూతురు చనిపోయింది. విరాట్ కోహ్లీ వికెట్ పడిపోవడానికి, నా కూతురు చనిపోవడానికి సంబంధం లేదు. అది కోఇన్సిడెన్స్ మాత్రమే.” అని బాలిక తండ్రి అజయ్ పాండే చెప్పారు. ఫైనల్‌గా తన కూతురు చనిపోయేటప్పుడు భారత జట్టు బాగానే ఆడు తోందని, కోహ్లీ అసలు బ్యాటింగ్‌కే దిగలేదని బాలిక తండ్రి స్పష్టత నిచ్చారు.

## గురూజీ మనసులో సాయి పల్లవి!



సాయిపల్లవిని హీరోయిన్ గా ఒప్పించడం అన్నది ఎంత కష్టంగా ఉంటుందో ఇటీవలే దర్శకుడు చందు మొండేటి రివీల్ చేసిన సంగతి తెలిసిందే. ఆమెని ఒప్పించే సరికి తల ప్రాణం తోకకు వస్తుందని చెప్పకనే చెప్పాడు. ఆవిడతో ఎవరు సినిమా చేయాలనుకున్నా? ఆ డైరెక్టర్ చాలా సందేహాలు నివృతి చేయాలని..అదంత ఈజీగానూ ఉండదని తన అనుభవాన్ని చెప్పుకొచ్చాడు.నా తర్వాత ఆమెతో ఏ డైరెక్టర్ పని చేస్తారో గానీ..అతని పని అయిపోయినట్లేనని సరదాగా వ్యాఖ్యానించారు. ప్రస్తుతం సాయి పల్లవి బాలీవుడ్ లో రామయణంలో నటిస్తోన్న సంగతి తెలిసిందే. తెలుగులో మాత్రం ఇంత వరకూ కొత్త సినిమాలేవి కమిట్ అవ్వలేదు. దీంతో ‘తండేల్’ తర్వాత ఏ సినిమా చేస్తుంది అన్నది ఆసక్తికరంగా మారింది. అయితే ఈ వరుసలో ముందుంది గురూజీ త్రివిక్రమ్ అని సమాచారం.ప్రస్తుతం త్రివిక్రమ్ ఐకాన్ స్టార్ అల్లు అర్జున్ తో ఓ పాన్ ఇండియా సినిమా చేయడానికి కథ సిద్దం చేస్తోన్న సంగతి తెలిసిందే. ఇది మైథలాజికల్ టచ్ ఉన్న కథ. ఇప్పటికే మొదటి భాగం కథ సిద్దమైంది. అయితే ఇందులో హీరోయిన్ గా సాయి పల్లవి అయితే బాగుంటుందని గురూజీ భావిస్తున్నాడట. సినిమాలో అతడు రాసిన పాత్ర యారోగేంట్ గా ఉంటుందట. ఆ రోల్ కు సాయి పల్లవి పర్ఫెక్ట్ గా సూటువుతుందట.దీంతో ఆ పాత్రకు గురూజీ సాయిపల్లవిని తీసుకునే ఆలోచనలో ఉన్నట్లు కనిపిస్తుంది. త్రివిక్రమ్ సినిమాల్లో హీరోయిన్ పాత్రలు డీసెంట్ గానే ఉంటాయి. హీరోయిన్ పాత్రకు వెయిట్ ఉంటుంది. స్టోరీలో భాగంగానే అతడి పాత్రలు పుడుతుంటాయి. కాబట్టి ఆ రకంగా ఎలాంటి ఇబ్బంది లేదు. ఇక సాయి పల్లవిని ఒప్పించడం గురూజీకి పెద్ద విషయం కాదు. అతడు ఏ సినిమా చేసినా చాలా క్లియర్ గా ఉంటాడు. పాత్రల విషయంలో ఎలాంటి గందరగోళం ఉండదు. అరటి పండు వలిచి నోట్లో పెట్టినట్లే ఉంటుంది అతడి వివరణ. కాబట్టి సాయిపల్లవిని మ్యానేజ్ చేయడం అయనకి పెద్ద ప్రాబ్లమ్ కాకపోవచ్చు.

## హిట్ సినిమాను మిస్ అయిన నాగ్



ఈ జెనరేషన్ లో మల్టీస్టారర్ సినిమాలు మొదలైంది సీతమ్మ వాకట్లో సిరిమల్లె చెట్టు సినిమాతోనే. శ్రీకాంత్ అడ్డాల దర్శకత్వంలో విక్టరీ వెంకటేష్, సూపర్ స్టార్ మహేష్ బాబు కలయికలో తెరకెక్కిన ఈ సినిమా 2013లో రిలీజై బ్లాక్ బస్టర్ గా నిలిచింది. మొన్న మార్చి 7న ఈ సినిమాను రీరిలీజ్ చేయగా, మరోసారి ఆడియన్స్ ఈ సినిమాకు బ్రహ్మరథం పట్టారు.సీతమ్మ వాకిట్లో రీరిలీజై మంచి రెస్పాన్స్ తెచ్చుకున్న సందర్భంగా డైరెక్టర్ శ్రీకాంత్ అడ్డాల రీసెంట్ గా ఓ ఇంటర్వ్యూలో పాల్గొని ఈ సినిమాకు సంబంధించిన కొన్ని ఆసక్తికర విషయాలను షేర్ చేసుకున్నారు. వెంకటేష్, మహేష్ అన్నదమ్ములుగా భలే ఒదిగిపోయారనుకుంటున్న ఈ సినిమా కథ ముందుగా అక్కినేని నాగార్జున కోసం అనుకున్నట్టు ఆయన తెలిపారు.కొత్త బంగారు లోకం సినిమా రిలీజ్ తర్వాత సంక్రాంతికి ఊరెళ్తున్న టైమ్ లో ఎడిటర్ మార్తాండ్ కె. వెంకటేష ఫోన్ చేసి నాగార్జున గారికి ఏదైనా కథ ఉందా అని అడిగారని, సడెన్ గా నాగ్ సర్ కు కథ అనగానే టెన్షన్ పడుతూ, చెప్తాను అని ఫోన్ పెట్టేశానని చెప్పిన శ్రీకాంత్ ఆ జర్నీలోనే నాగ్ తో ఛాన్స్ వస్తే ఎలాంటి కథ చెప్పాలని ఆలోచించారట.ఎప్పట్నుంచో అనుకుంటున్న అన్నదమ్ముల కథ చేస్తే బావుంటుందనుకుని ఫిక్షై ఊరి నుంచి తిరిగొచ్చి నాగ్ ను కలిసి మల్టీస్టారర్ పాయింట్ ఉందని చెప్పానని, ఇద్దరు హీరోలుంటారని, ఇంకా స్టోరీ డెవలప్ చేయలేదని చెప్పారట. దానికి నాగ్ సరే చూద్దామన్నారట. తర్వాత మూడు రోజులకు మార్తాండ్ వెంకటేష్ ఫోన్ చేసి సురేష్ బాబు పిలుస్తున్నారు. వెంకీతో సినిమా అంటున్నారని రమ్మంటే వెళ్లానని శ్రీకాంత్ అన్నారు.తాను వెళ్లినప్పుడు సురేష్ బాబుతో పాటూ వెంకటేష్ కూడా ఉన్నారని, కొత్త బంగారు లోకం సినిమా బాగా తీసినందుకు అభినందించారని శ్రీకాంత్ చెప్పారు. ఏదైనా కథ ఉంటే చెప్పు, చేద్దామన్నారని, ఇద్దరు అన్నదమ్ముల కథ అనుకుంటున్నానని లైన్ చెప్పగానే అది నచ్చి సురేష్ బాబు డెవలప్ చేయమన్నారని చెప్పారట. కానీ తాను మాత్రం రెండో సినిమా దిల్ రాజు గారికే చేయాలని చెప్పానని, దానికి వాళ్లు కూడా సరే ముందు కథ బాగా రెడీ చెయ్ అన్నారని, అలా వెంకటేష్ వల్ల సీతమ్మ వాకిట్లో సినిమా మొదలైందని శ్రీకాంత్ తెలిపారు. ఈ విషయం తెలుసుకున్న అక్కినేని అభిమానులు నాగ్ మంచి సినిమాను మిస్ అయ్యారని ఫీలవుతున్నారు.

## నా సినిమా సేఫ్.. నాని సవాల్‌పై డైరెక్టర్ వివరణ!

తెలుగు సినిమా పరిశ్రమలో ప్రయోగాత్మక కథల కోసం ఎప్పుడూ ముందుంటూ, వైవిధ్యమైన చిత్రాలను సమర్పించడంలో నేచురల్ స్టార్ నాని ప్రత్యేకంగా నిలుస్తున్నాడు. నాని నిర్మించిన ‘కోర్టు’ మూవీపై ఆయన పెట్టుకున్న నమ్మకం ఇప్పుడు అందరి దృష్టిని ఆకర్షిస్తోంది. ఈ సినిమా ప్రియదర్శి, హర్ష్ రోషన్, శ్రీదేవి, శివాజీ ప్రధాన పాత్రల్లో తెరకెక్కగా, దీప్తి గంట, ప్రశాంతి త్రిపిరినేని నిర్మాణంలో, రామ్ జగదీష్ దర్శకత్వంలో రూపుదిద్దుకుంది. మార్చి 14న థియేటర్లలో విడుదల కానున్న ఈ సినిమాకు నాని ప్రత్యేకంగా ప్రమోషన్ చేస్తున్నారు.ఇటీవల జరిగిన ప్రీ రిలీజ్ ఈవెంట్‌లో నాని చేసిన వ్యాఖ్యలు పెద్ద చర్చకు దారి తీశాయి. “ఈ సినిమా నచ్చకపోతే, నా ‘హిట్ 3’ సినిమాను చూడక్కర్లేదు” అంటూ తాను ఈ చిత్రంపై ఎంత నమ్మకం పెట్టుకున్నాడో వెల్లడించాడు. నాని చెప్పిన ఈ మాటలు సినీ ప్రియులలో ఆసక్తిని రేకెత్తించగా, ఇప్పుడు సినిమా మీద ఉన్న హైప్‌ను మరింత పెంచేలా దర్శకుడు శైలేష్ కొలను ట్వీట్ చేశారు.‘హిట్’ సిరీస్ డైరెక్టర్ శైలేష్ కొలను ‘కోర్టు’ ప్రీమియర్ వీక్షించిన తర్వాత తన అభిప్రాయాన్ని సోషల్ మీడియాలో పంచుకున్నారు. సోషల్ మీడియాలో “నా సినిమా సేఫ్” అంటూ మొదలుపెట్టి, సినిమా గురించి గొప్ప అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు. “కోర్ట్ ఒక భావోద్వేగంగా నడిచే చిత్రం. ప్రతి ఒక్కరికీ ఇది తప్పకుండా చూడాల్సిన సినిమా. ఎందుకంటే ఇది మనందరికీ చాలా విషయాలను అందిస్తుంది. ఈ సినిమాకు భాగస్వామిగా ఉండటం గర్వంగా ఉంది” అని అన్నారు.అంతేకాదు, “నా మిత్రుడు నాని, నిర్మాత ప్రశాంతి, దర్శకుడు జగదీష్, హీరో ప్రియదర్శి అందరికీ శుభాకాంక్షలు. ప్రియదర్శి కెరీర్‌లో మరో అద్భుతమైన పాత్ర ఇది” అని ప్రశంసించారు. చివరగా “ఇప్పుడు మళ్లీ ఎడిట్ రూమ్‌లోకి వెళ్తున్నా. అందరూ కోర్టు సినిమా చూడండి” అంటూ తన ట్వీట్‌ను ముగించారు. నాని చేసిన సవాల్‌కు ‘కోర్టు’ సినిమాను చూసిన తర్వాత దర్శకుడు శైలేష్ కొలను ఇచ్చిన సమాధానం ఇది.కోర్టు సినిమా మంచి కథ, బలమైన ఎమోషన్లతో కూడిన చక్కని సినిమా అని ఆయన ట్వీట్‌లో స్పష్టంగా వెల్లడించారు. ఇప్పటికే సినీ వర్గాలు, మీడియా ప్రముఖులు సినిమా గురించి అద్భుతమైన రివ్యూలు ఇస్తుండటంతో, ప్రేక్షకుల స్పందన ఎలా ఉంటుందనేది ఆసక్తిగా మారింది. ‘కోర్టు’ సినిమాపై వచ్చిన ప్రస్తుత స్పందన చూస్తే, నాని పెట్టుకున్న నమ్మకం ఫలించిందనే అనిపిస్తోంది. సినిమా విడుదలైన తర్వాత ప్రేక్షకులు ఎలాంటి తీర్పు ఇస్తారో చూడాలి.



EDITED, PRINTED, PUBLISHED AND OWNED BY CHALLA SRIKANTH, PRINTED AT SRINIVASA PRINTERS D.NO 7-4-5, NEAR RAMALAYAM TEMPLE, BAPATLA WEST,(U) VILLAGE, BAPATLA -522101, GUNTUR DISTRICT, ANDHRA PRADESH, PUBLISHED AT D.NO 7-4-5, NEAR RAMALAYAM TEMPLE, BAPATLA -522101 GUNTUR DISTRICT, ANDHRA PRADESH,
EDITOR : CHALLA SRIKANTH, RNI : APBIL / 2023 / 86665, CELL: 6281086394 , EMIL SRIKANTH9550389070@GMAIL.COM